# AUCHITHYAM

UGC-CARE listed Journal

ISSN: 2583-4797

Special Issue

International Research Journal for Telugu Language & Literary Studies


తెలుగుశాఖ

ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి)

సిద్ధిపేట, తెలంగాణ.

# “సామల సదాశివ యాదిలో”



“కళారత్న” డాక్టర్ సామల సదాశివ గారి జయంతి ప్రత్యేకసంచిక


UGC CARE list - Group I Journal
Sr.No. 328 under
Arts and Humanities Discipline

May - 2023

Volume - 04 | Issue - 06

11-05-2023

www.auchithyam.com

# AUCHITHYAM

UGC-CARE Listed Journal, ISSN: 2583-4797

(UGC-CARE Journal Sr. No. 328 under GROUP 1 in Arts and Humanities Discipline)

Link to UGC-CARE list: CLICK HERE

## EDITORIAL BOARD

### Editor-in-Chief

"Satavadhani"

**Dr. Rambhatla Parvatheeswara Sarma**

### Chief Advisor

**Dr. Rambhatla Venkataraya Sharma**

### Executive Editors

**Dr. MBSS Narayana**
**Dr. P. Srinivasa Rao**

### Associate Editors

**Mrs. G. Yamuna Rani**
**Dr. R. Ganapati Rao**
**Dr. P. Mukunda Rao**
**Dr. P. Chiranjeevi Rao**
**Dr. K. Hanumanta Rao**

## EDITORIAL ADVISORY BOARD

**Prof. (Mrs.) M. Praphulla**
**Prof. Rani Sadasiva Murty**
**Prof. C. S. Rama Chandra Murty**
**Prof. Darla Venkateswara Rao**
**Dr. B. Bhujanga Reddy**
**Sri N.V. Anantha Krishna**

ప్రచురణ : 11.05.2023
ప్రతులకు : www.auchithyam.com
పబ్లిషర్స్ : Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust,
Visakhapatnam-531173. Andhra Pradesh, India
Cell: 7989110805. Email: editor@auchithyam.com

**Copyright © AUCHITHYAM.COM**

**గమనిక:**

ఈ సంచికలోని వ్యాసాలలో అభిప్రాయాలు రచయితల వ్యక్తిగతమైనవి.
వాటికి సంపాదకులు గానీ, పబ్లిషర్స్ గానీ ఎలాంటి బాధ్యత వహించరు.

AUCHITHYAM
UGC-CARE Listed Journal, ISSN: 2583-4797
(UGC-CARE Journal Sr. No. 328 under GROUP 1 in Arts and Humanities Discipline)
Link to UGC-CARE list: CLICK HERE

"కళారత్న" డాక్టర్. సామల సదాశివ గారి జయంతి ప్రత్యేకసంచిక

# " సామల సదాశివ యాదిలో "

ఔచిత్యమ్ - అంతర్జాల తెలుగు పరిశోధన మాసపత్రిక ప్రత్యేక సంచిక

తెలుగుశాఖ
ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)
సిద్ధిపేట, తెలంగాణ.

**సంపాదకులు**

**డా. యస్. మహేందర్**

సహాయాచార్యులు & అధ్యక్షులు, తెలుగుశాఖ.

**ఉపసంపాదకులు**

**డా. ఆర్. మహేందర్ రెడ్డి**

సహాయాచార్యులు, తెలుగుశాఖ.

**పిన్నోజి నరేష్**

అధ్యాపకులు, తెలుగుశాఖ.

# AUCHITHYAM

UGC-CARE Listed Journal, ISSN: 2583-4797

(UGC-CARE Journal Sr. No. 328 under GROUP 1 in Arts and Humanities Discipline)

Link to UGC-CARE list: CLICK HERE

## "కళారత్న" డాక్టర్. సామల సదాశివ గారి జయంతి ప్రత్యేకసంచిక

May - 2023 (Volume-4, Issue-6) – Special Issue: మే - 2023 (సంపుటి-4 సంచిక-6) – ప్రత్యేకసంచిక

## Table of Contents - విషయసూచిక



| # | | వ్యాసశీర్షిక - Title of the Paper | పరిశోధకులు - Author Name | PDF | పుటలు |
|---|---|---|---|---|---|
| I | | Cover Page | ముఖచిత్రం | PDF | I |
| II | | Table of Contents | విషయసూచిక | PDF | II |
| III | | Editorial of the Special Issue | ప్రత్యేకసంచిక సంపాదకీయం | PDF | III |
| 1 |  | గాలిబు కవిత్వంపై సదాశివ ఆలోచనలు | ఆచార్య కరిమిండ్ల లావణ్య | PDF | 01-05 |
| 2 |  | అమలిన ప్రేమాస్పదం: సదాశివ "నిరీక్షణం" | డా. ఆర్. మహేందర్ రెడ్డి | PDF | 06-13 |
| 3 |  | తెలుగువారి అంజద్ సామల సదాశివ | డా. యస్. మహేందర్ | PDF | 14-19 |
| 4 |  | మలయమారుతాలలో సదాశివ సంగీతఝరులు | చక్రహరి రమణ | PDF | 20-26 |
| 5 |  | సామల సదాశివ జీవితం: సాహిత్యం | జంగిటి వేణు | PDF | 27-32 |
| 6 |  | సామల సదాశివ సాహిత్యంపై ప్రభావం చూపిన ప్రతిభామూర్తులు | పిన్నోజి నరేష్ | PDF | 33-37 |
| 7 |  | సదా యాదిలో సామల | తిప్పర్తి మంజుల | PDF | 38-45 |



View Archives - పాత సంచికలు

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_editorial.php

# "సామల సదాశివ యాదిలో"

## "కళారత్న" డాక్టర్. సామల సదాశివ గారి జయంతి ప్రత్యేకసంచిక

(ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) సిద్ధిపేట, సిద్ధిపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం.)

## సంపాదకీయం

తెలుగు సాహిత్య చరిత్రలో సామల సదాశివ గారి ప్రస్థానం విశిష్టమైనది. తెలుగు, ఉర్దూ భాషల్లోని సారస్వతం, ఉత్తర దక్షణాది సంప్రదాయ సంగీతం ఒకచోట మూర్తీభవించిన తెలుగు సాహితీ మూర్తి సదాశివ గారు. బహుభాషావేత్తగా, బహుముఖీన ప్రక్రియల్లో సాహిత్యాన్ని సృష్టించిన సదాశివ వ్యక్తిత్వం ఉత్తమోత్తమమైనది. కాల్పనికవాదం నుండి అభ్యుదయం వరకు అన్ని భావాలు వారి సాహిత్యంలో కనిపిస్తాయి. తన జీవిత విశేషాలను " యాది" చేసుకొని అందించిన ముచ్చట్లు వారి జీవితానుభవాలను అందిస్తూనే నేటి తరానికి సక్రమమైన జీవనమార్గాన్ని నిర్దేశిస్తాయి. అనువాదకుడిగా ఇతర భాషా వుల సాహిత్యాన్ని తెలుగు వారికి అందిచి భాషను, సార్వత్రిక భావనలను సుసంపన్నం చేసిన మహానీయుడాయన. ఇంతటి మహోన్నత వ్యక్తిత్వం కలిగిన డాక్టర్.సామల సదాశివ గారి జయంతి 11 మే 2023.

ఈ సందర్భంగా వారి సాహిత్యస్మృతిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల(స్వయంప్రతిపత్తి) సిద్ధిపేట తెలుగు విభాగం వారు "ఔచిత్యం తెలుగు అంతర్జాల మాసపత్రిక" వారి సుహృద్భావం సౌజన్యంతో "**సామల సదాశివ –యాదిలో**" అనే ప్రత్యేక సంచికను వెలువరిస్తున్నాం. ఈ సంచిక నిమిత్తం సామల సదాశివ గారి సాహిత్య వ్యక్తిత్వాలను ఆవిష్కరించే వ్యాసాలను అందించిన రచయితలకు, పరిశోధక విద్యార్థులకు ధన్యవాదాలు. తెలుగు విభాగం నుండి ఈ సంచిక వెలువరించడానికి ప్రోత్సాహం అందించిన కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య చలసాని ప్రసాద్ గారికి ధన్యవాదాలు. ఈ అవకాశం కలిగించిన ఔచిత్యం అంతర్జాల మాసపత్రిక సంపాదకులకు కృతజ్ఞతలు.

ఇట్లు

**ప్రత్యేకసంచిక సంపాదకమండలి**

***

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023/full_papers/may23_spl_01.php

# "సామల సదాశివ యాదిలో"

## "కళారత్న" డాక్టర్. సామల సదాశివ గారి జయంతి ప్రత్యేకసంచిక

(ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) సిద్ధిపేట, సిద్ధిపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం.)

# 1. గాలిబు కవిత్వంపై 'సదాశివ' ఆలోచనలు



**ఆచార్య కరిమిండ్ల లావణ్య**
అధ్యక్షులు, తెలుగు అధ్యయనశాఖ,
ప్రిన్సిపాల్, తెలంగాణ విశ్వవిద్యాలయం (సౌత్ క్యాంపస్),
తెలంగాణ విశ్వవిద్యాలయం, నిజామాబాద్–503 322, తెలంగాణ.
సెల్: +91 98484 10244. Email: lavanyakarimindla@gmail.com

**వ్యాససంగ్రహం:**

సామల సదాశివ బహుభాషా కోవిదులు. ఇంగ్లీష్, హిందీ, మరాఠీ, ఉర్దూ, పారసీ భాషల్లో అధ్యయన, అధ్యాపనగలవారు. వీరు హిందుస్థానీ సంగీతం గురించి, ఉర్దూ భాషను గురించి, ఉర్దూ గజళ్ళ గురించి చెప్పిన విషయాలు చాలా మందికి తెలియనే తెలియదు. వాటిలో మీర్జా గాలిబ్ సాహిత్యంపై సదాశివ చెప్పిన కొన్ని ముచ్చట్లు చెప్పటమే ఈ వ్యాసముఖ్యోద్దేశం.

**Keywords:** గాలిబ్, సదాశివ, అధ్యయనం, అధ్యాపనం, దృక్పథం, సాహిత్యాభివృద్ధి, సంగీతాభివృద్ధి, భాషాభివృద్ధి, ప్రముఖులు, అభిప్రాయాలు, చమత్కృతి, ప్రపంచం, భావం, కానుకలు, విశిష్టత, శబ్దాడంబరం, ఆలోచన, భాషా సౌందర్యం, క్రమశిక్షణ, గుణాలు, విద్య, సన్మార్గం, అత్యద్భుతం.

### 1. ఉపోద్ఘాతం:

మీర్ తఖ్ మీర్ తర్వాత ఉర్దూ కవుల్లో మీర్జా గాలిబ్ స్థానమే ఉన్నతమైంది. ఈయన పొందిన కీర్తి ప్రతిష్టలు మరే ఉర్దూ కవులు పొందలేదు. 1797–1869 మధ్య కాలంలో జీవించి ఉన్న గాలిబ్ గురించి తెలుగు సాహితీవేత్తల్లో ప్రముఖులైన సదాశివ బలమైన అభిప్రాయాలను చెప్పటంతో పాటు వారి కవిత్వాన్ని అనువాదం కూడా చేసారు.

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023/full_papers/may23_spl_01.php

## 2. పూర్వ పరిశోధనలు:

సదాశివ సాహిత్యంపై ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలు జరిగాయి. ఈ పరిశోధనల్లో తెలంగాణ నుంచి సుదీర్ఘ కాలం సాహిత్య కృషి చేసిన నిత్య సాహిత్య పిపాసిగా తేలింది. సదాశివ తన జీవితకాలంలో అత్యంత ఎక్కువ పుస్తకాలను చదివారు. వారు చదివినన్ని పుస్తకాలు నేటి కాలంలో ఎవరూ చదువలేదనేది వాస్తవం.

## 3. సమాచార సేకరణ:

సదాశివ రాసిన మలయ మారుతాలు, ఉర్దూ సాహిత్యం, అమ్జద్ రుబాయిలు, మిర్జా గాలిబు పుస్తకాలను అధ్యయనం చేయటంతో పాటు వారిపై కాత్యాయనీ విద్మహే, గన్నమరాజు గిరిజా మనోహరబాబు, వెల్చాల కొండలరావు, బి.నరసింగరావు తదితరులు రాసిన విమర్శ వ్యాసాలను అధ్యయనం చేసాను. సదాశివకు గాలిబు సాహిత్యంపై ఉన్న ఆలోచనలను నాలుగు భాగాలుగా విభజించుకున్నాను. సదాశివ దృష్టిలో గాలిబు కవిత్వం, సదాశివ గాలిబు సాహిత్యాన్నంతా అధ్యయనం చేసి 17వ శతాబ్దపు నాటి సాహిత్యాన్ని నేటి కాలానికీ వర్తింపజేసిన విధానం గాలిబ్ కవితా మాధుర్యం, సదాశివ గాలిబు కవిత్వాన్ని అనుసరించిన విధానం ద్వారా వ్యాస విశ్లేషణ చేసాను.

బహుముఖీనత్వాన్ని కలిగి ఉన్న సదాశివ భాషాభివృద్ధికి, సాహిత్యాభివృద్ధికి, సంగీతాభివృద్ధికి కృషి చేసినవారు. తెలుగు సాహిత్య చరిత్రలో సురవరం ప్రతాపరెడ్డి, కాళోజీ నారాయణరావు, సామల సదాశివ మాత్రమే తెలంగాణలో పితామహుల్లాంటివారు. సాంఘిక దృక్పథం, భాష, సాహిత్యం, సంగీతాన్ని ప్రజల వద్దకు తీసుకొనివెళ్ళినవారు. చాలా మందికి వాటిలో రుచి, అభిరుచి, పరిచయం, ప్రవేశం కల్పించాలన్న, అసలైన ప్రజాస్వామ్య దృక్పథం కలవారు.

గాలిబ్ను బాగా చదివిన సదాశివ అతనికి ఉర్దూ కవిత్వానికి వచ్చినంత పేరు ఫారసీ కవితకు గాని, ఫారసీ వచన రచనకు గాని రాలేదంటారు. ప్రొఫెసర్ రసీద్ అహమద్ సిద్ధిఖీ ఇలా అంటారు– "**మొగలులు మన దేశానికి అమూల్యమైన మూడు కానుకలిచ్చారు. 1) తాజ్మహల్, 2) ఉర్దూ, 3) గాలిబు**" (జయంతి – పుట: 67).

## 4. సదాశివ దృష్టిలో గాలిబ్ కవిత్వం:

గాలిబ్ కవిత్వాన్ని గురించి, అతని స్వభావం గురించి రెండు వ్యతిరేక భావాలేర్పడ్డాయని అంటారు సదాశివ. 1) కొందరి దృష్టిలో గాలిబు కవితలో అన్వయ కాఠిన్యం, శబ్దాడంబరం, శబ్ద చమత్కృతి తప్ప ఏమీ లేదు. 2) కొందరి దృష్టిలో అతని కవిత

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023/full_papers/may23_spl_01.php

అత్యద్భుతం. **‘‘ప్రపంచంలో మంచి కవులు, చాలా మంచి కవులు ఎందరో ఉన్నారు. కాని గాలిబు శైలి విశిష్టమైందని”** (జయంతి – పుట: 69) గాలిబే చెప్పుకున్నాడు.

గాలిబు పన్నెండు సంవత్సరాల వయసులోనే కవితా రచన ప్రారంభించాడు. అప్పటి కాలంలో అతని గజలును ఆగ్రాలోనే ఉండే వృద్ధ మహాకవి మీర్కు ఎవరో వినిపిస్తే ఈ కుర్రవాడు మహామేధావి. మంచి గురువు దొరికితే అద్భుతమైన కవిత చెప్పి మహాకవి కాగలడు. లేకపోతే ఎవరికీ అర్థం కాని కవిత చెప్తాడు అని అన్నాడట. గాలిబు తన గురించి తనే చలోక్తులు వేసుకునేవాడు. ‘‘ఉర్దూ కవితకు నువ్వొక్కనివే ఉస్తాద్వు కావు గాలిబు! వెనుకటికి మీర్ అనే మహాకవి కూడా ఉండేవారంటారు’’ – అని గాలిబే చెప్పుకున్నాడు. తన గురించి తాను గొప్పవాడివి కాదని చెప్పుకునే వ్యక్తిత్వం చాలా తక్కువ మందిలో ఉంటుంది. అందుకే నేను గాలిబును చదివాను అంటాడు సదాశివ.

గాలిబు సమకాలీనులు మోమిన్ కవిత గొప్పదని, జోఖ్ కవిత గొప్పదని, గాలిబు కవిత అర్థం కాదని అనేవారని సదాశివ అంటారు. కాని, గాలిబు తన కవిత్వంలో– నాకు ప్రశంసలతో పనిలేదు. ప్రతిఫలాపేక్ష లేదు. నా షేర్లలో అర్థం లేకపోతే లేకపోనీ అంటాడు. సదాశివ గాలిబు కవిత్వాన్ని ఉద్దేశించి ఇలా అంటారు. అతనికి స్వాభిమానం మెండు – సాహిత్యాహంకారమూ మెండే. అవి అతనికి శోభించేవే కాని వాటివలన చాలా అభిమానాలు పొందినాడు. తన పెన్షన్ కేసు గురించి కలకత్తా వెళ్తూ మార్గమధ్యంలో మూడేళ్ళు మజిలీలు చేస్తూ గడిపినాడు. మజిలీ చేసిన చోటల్లా సాహిత్య రసికులు, కవులు, విద్వాంసులు అతన్ని నెలల తరబడి కదలనిచ్చేవారు కాదు.

## 5. సదాశివ చెప్పిన గాలిబ్ కవితా మాధుర్యం:

**‘‘యారబ్! జమాన ముఝ్కో మిటాతాహై కిస్లియే**

**లూహే – జహాఁపె హుర్ఫె – మకర్రర్ నహీహూఁమై’’ (జయంతి – పుట: 73)**

భగవంతుడా! కాలమెందుకిలా నన్ను తుడిచివేస్తున్నది? ప్రపంచపటం మీద రెండుసార్లు రాయబడిన అక్షరాన్ని కానుగదా నేను. ఒకే అక్షరం రాయవలసిన చోట పొరపాటున ఆ అక్షరాన్నే రెండుసార్లు రాస్తే రెండవ అక్షరాన్ని తుడిచివేస్తారు కదా! తుడిచివేయబడే రెండవ అక్షరం అవసరం లేదు. ఏదైనా మొదటి ప్రయత్నమే బలంగా ఉండాలనే తాత్త్వికత మనకు బోధపడుతుంది.

**‘‘బస్కెదుష్వార్ హైహర్ కాం కా ఆసాఁ హోనా**

**ఆద్మీ కోభీ మయస్సర్ నహీఁ ఇన్సాఁ హోనా’’ (జయంతి – పుట: 191)**

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023/full_papers/may23_spl_01.php

ఇది గాలిబ్ మాట. ఈ లోకంలో ప్రతి విషయం అంత సులభంగా అర్థం కాదు. ముఖ్యంగా మనిషి మానవత్వం గల మనిషిగా జీవించటం ఎంతో కష్టసాధ్యం. ఇట్లాంటివి ఎన్నో విశేషాలు కలిగిన కవితలు డా. సదాశివ కవితల్లో చోటుచేసుకున్నాయి.

జీవితం ఎంత తొందరగా గడచిపోతుందో కాలం చేతిలో జీవితం ఓడిపోతుందని జీవితం మన చేతిలో లేదంటాడు గాలిబు.

**"రామే హై ఉమ్ర కహాఁ దేఖియే థమే**

**నై హాథ్ బాగ్ పర్ హై న పాహై రికాబ్ మే"**

జీవితమనే గుర్రం వడిగా పరుగెత్తుతున్నది. మనం నిస్సహాయులం. చేతిలో కళ్లెం లేదు. రికాబ్లో కాలులేదు. గాజు కుప్పెలో మైనపువత్తిని ఉంచి వెలిగించేవాళ్లు. అది తెల్లవారే వరకు వెలిగేది. జీవితం కూడా అంతే. ఎపుడు అంతమవుతుందో ఎవరికీ తెలియదంటారు సదాశివ.

### 6. సదాశివ కవిత్వం – గాలిబ్ కవిత్వ అనుసరణ:

మనిషి మనిషిగా రాణించటానికి అవసరమైన గుణగణాలు తనకు తానే పెంపొందించుకోవాలి. సమాజాలను, విద్యనిచ్చి విజ్ఞుణ్ణి చేసిన గురువును గౌరవించాలి. అదే భావాన్ని సదాశివ ఇలా చెప్పారు.

**"తల్లిదండ్రులఁ బరదైవతముల రీతి**

**నెంచి, సేవించు బాలురే యిద్ధ మతులు**

**గురువులన్ గౌరవించి – సోదరులభాతిఁ**

**దోడి వారినిఁ బ్రేమతోఁ జూడవలయు" (జయంతి – పుట: 191)**

ప్రతి మనిషి తన జీవితాన్ని ఒక క్రమశిక్షణతో నడిపించుకొని తన ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, మేధస్సుకు పదను పెట్టుకోవాలన్నారు సదాశివ.

### 7. పరిశోధనా ఫలితాలు:

నేడు తెలంగాణలో గజల్ సాహిత్యం రావటానికి మూలం ఆనాటి వలీ, గుల్షన్, గాలిబు, ఖాజీ మహమూదు, సిరాజ్ తదితర కవులు రాసిన కవిత్వమే. హిందూ – ముస్లిం సమైక్యతకు పునాదిగా గాలిబు కవిత్వం నిలిచిందని చెప్పవచ్చు.

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023/full_papers/may23_spl_01.php

## 8. ముగింపు:

డా. సామల సదాశివ ఉర్దూ కవిత్వాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసిన వారు కనుక ఉర్దూ రస గుళికల్ని ఎన్నింటినో తెలుగు పద్యాల రూపంలో మన ముందు ఉంచి ఆ భాషా సౌందర్యాన్ని కళ్ళకు కట్టించారు. ‘‘జనే న జగ్మే అలావో తో షేర్ కిస్ మక్సద్’’ కవిత్వం కనీసం చలిమంటంతటి వేడినైనా కలిగించాలి. లేకుంటే దాంతో ఏం ప్రయోజనం? అని ప్రశ్నించాడు. సదాశివ కవిత్వం పాఠకున్ని గొప్ప చైతన్యం వైపు మరల్చుతుంది. ఆలోచింపజేస్తుంది. అపారమైన అనుభవంతో, అధ్యయనంతో సమాజాన్ని సన్మార్గంలో నడిపించటానికి ఉర్దూ, ఫారసీ, తెలుగు కవిత్వాలను పేటికలో పేర్చి వాడుకొన్నవారు డా. సామల సదాశివ.

## 9. ఉపయుక్తగ్రంథసూచి:


1. జయంతి త్రైమాస పత్రిక, ఏప్రిల్–సెప్టెంబర్. జయంతి ప్రచురణలు. హైద్రాబాద్: 2012.
2. సదాశివ, సామల.అమ్జద్ రుబాయిలు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ. హైద్రాబాద్: 1963
3. సదాశివ, సామల. యాది. మాస్టర్ మల్టీ మీడియా. హైద్రాబాద్: 2005
4. సదాశివ, సామల. ఉర్దూ సాహిత్యం, తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ ట్రస్ట్. హైద్రాబాద్: 2007.
5. సదాశివ, సామల. మిర్జా గాలిబ్ (జీవితము – రచనలు) ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ. హైద్రాబాద్: 1969.
6. సదాశివ సామల. మలయ మారుతాలు. తెలుగు విశ్వవిద్యాలయం. హైద్రాబాద్: 2001.


***

**గమనిక: ఈ పత్రికలోని వ్యాసాలలో అభిప్రాయాలు రచయితల వ్యక్తిగతమైనవి.**

**వాటికి సంపాదకులు గానీ, పబ్లిషర్స్ గానీ ఎలాంటి బాధ్యత వహించరు.**

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_02.php

# "సామల సదాశివ యాదిలో"

## "కళారత్న" డాక్టర్. సామల సదాశివ గారి జయంతి ప్రత్యేకసంచిక

(ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) సిద్ధిపేట, సిద్ధిపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం.)

# 2. అమలినప్రేమాస్పదం: సదాశివ "నిరీక్షణం"



**డా. ఆర్. మహేందర్ రెడ్డి**
తెలుగు సహాయాచార్యులు,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) సిద్ధిపేట,
సిద్ధిపేట, తెలంగాణ.
సెల్: +91 9959525955. Email: ra.mahi.1947@gmail.com

**వ్యాససంగ్రహం:**

ఆధునిక తెలుగు సాహిత్యచరిత్ర లో పాశ్చాత్యులకు చెందిన కాల్పనికవాద ప్రభావంతో కృష్ణశాస్త్రి మొదలుకొని ఎందరో కవులు అమూల్యమైన రచనలు వెలువరించారు. రాయప్రోలు సుబ్బారావు ప్రతిపాదించి ప్రచారం చేసిన అమలిన ప్రేమ సిద్ధాంతాన్ని చాలామంది సమకాలీన కవులు తమ రచనలలో అభివ్యక్తం చేశారు. కేంద్రసాహిత్య అకాడెమీ అవార్డు గ్రహీతగా, సంగీతసాహిత్య సారస్యాన్ని తెలిసిన వ్యాసకర్తగా పేరెన్నికగన్న సామల సదాశివ నవయువకుడిగా కాల్పనికవాదాన్ని, అమలిన ప్రేమభావాన్ని మేళవించి 1952 లో రాసిన చక్కని ఖండకావ్యం "నిరీక్షణ". నిరీక్షణ సమగ్రఅధ్యయనం, కాల్పనికవాదం, అమలిన ప్రేమభావం వంటి అంశాల అధ్యయనం ద్వారా ఇందులో ప్రతిపాదించబడిన అంశాలను విశ్లేషించడం జరిగింది. సదాశివ గారు తెలిపిన భౌతికమైన శారీరక సుఖం కన్నా మానసికమైన అమలిన ప్రేమ భావనతో పాటు సంయోగ సుఖాన్ని మించి ప్రియుని ఎడబాటు, నిరీక్షణలు గొప్ప ఉదాత్తమైన ప్రేమ భావనకు నిలయాలని తెలియజేసిన విధానాన్ని చెప్పడమే ఈ వ్యాసం ముఖ్య ఉద్దేశం.

**Keywords:** ఆధునికతెలుగుకవిత్వం, కాల్పనికవాదం, అమలినప్రేమ, భౌతిక-మానసికసాన్నిత్యం, ఖండకావ్యం, నిరీక్షణం, ఎడబాటు, విప్రలంబం, వియోగం.

### 1. ఉపోద్ఘాతం:

బహుభాషాకోవిదునిగా, సంగీతసాహిత్యాల సారస్యాన్ని అలవోకగా అందించిన వ్యాసకర్తగా, తెలుగు ఉర్దూ పలుకుబళ్ళ కలబోతతో హాయి గొల్పే ప్రసంగకర్తగా పేరెన్నికగన్న కేంద్ర సాహిత్యఅకాడమీ అవార్డు గ్రహీత సామల సదాశివ. వారు కవిగా

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_02.php

తొలినాళ్లలో రాసిన రచన "నిరీక్షణ". తెలుగు సాహిత్యంపై విశేష ప్రభావం చూపిన భావకవితాధోరణికి కొనసాగింపుగా వచ్చింది ఖండకావ్యం. 1952లో ముద్రణ పొందిన ఈ ఖండకావ్యంలో రాయప్రోలు సుబ్బారావు ప్రతిపాదించిన అమలినశృంగార భావనను సదాశివ కాల్పనిక కథాంశంతో, చక్కని శైలి రమ్యతతో, వియోగంలో ప్రేమాస్పదాన్ని చూపించారు.

## కాల్పనికవాదం – అమలిన ప్రేమ:

భౌతికమైన శారీరకసుఖం కన్నా మానసిక సాన్నిహిత్యమే గొప్పదిని చెప్పేది అమలినశృంగారం. దీన్ని ప్రతిపాదించిన రాయప్రోలు సుబ్బారావు - "**రతిస్థాయి అయిన శృంగారం కంటే విశిష్టమైనది, స్వచ్ఛమైనది అమలిన శృంగారం. ఇది స్నేహప్రవృత్తి స్థాయి భావం కాగల జీవితరసం**" (రాయప్రోలు సుబ్బారావు వినూత్న ప్రతిపాదనలు-వారసత్వం, ఆచార్య జి.వి.సుబ్రహ్మణ్యం) అని నిర్వచించారు. ఆధునికయుగం ప్రారంభం అయిన తర్వాత తెలుగుసాహిత్యంపై మొదట పాశ్చాత్యులకు చెందిన కాల్పనికవాద ప్రభావం ఎక్కువగా పడింది. వాస్తవిక అంశాల కన్నా ఊహాత్మకమైన ఇతివృత్తానికి ప్రాధాన్యతనివ్వడం కాల్పనికవాదంలో కనిపించే ప్రధానాంశం. దీనితోపాటు ప్రకృతి ఆరాధాన, ప్రియవియోగం మొదలైన అంశాలకు ఇందులో ప్రాధాన్యత కనిపిస్తుంది. కృష్ణశాస్త్రితో మొదలుకొని చాలామంది కవులు కాల్పనికవాద దృష్టితోనే కావ్యాలు రాశారు.

## నిరీక్షణం -ఇతివృత్తం:

కాల్పనికవాదాన్ని, అనుభవైకవేద్యమైన అమలిన శృంగారభావనను మేళవించి సామల సదాశివ గారందించిన విశిష్టరచన "నిరీక్షణ". తెలంగాణా ప్రాంతం నుండి వచ్చిన అతికొద్ది ఖండకావ్యల్లో నిరీక్షణ ఒకటి. విషాదాంత ఇతివృత్తంతో విలక్షణమైన ప్రేమ భావాన్ని వినూత్నంగా వ్యక్తీకరించడం హృద్యంగా అనిపిస్తుంది. ఇందులో నిరీక్షణ, అంబపాలి, మీరాబాయి అనే మూడు ఖండికలలో శారీరకసుఖం కన్నా మానసికమైన అమలిన ప్రేమభావన గొప్పదని ప్రతిపాదించారు. సదాశివ "నిరీక్షణ" ఖండకావ్యాన్ని మిక్కిలి ప్రేమాస్పదంగా అందించారు. ఇందలి కథాంశం పరిశీలిస్తే ఇతివృత్తం కన్నా భావనాత్మకమైన వినూత్న వ్యక్తీకరణ శైలికి ప్రాధాన్యతనిచ్చినట్లు తెలుస్తుంది.

చిన్నప్పుడే తల్లిని కోల్పోయిన గీత తండ్రి ఆదరణలో పెరుగుతుంది. ఎవరూ లేని తనకు ఎవరో ఒకరు తోడు కావాలని ఆరాటపడుతుంది ఆ తోడు కోసం తనకు తెలియకుండానే ప్రతిరోజు నదిని దాటి ఒక చెట్టు కింద నిరీక్షిస్తుంది. ఆ నిరీక్షణలో -

> **"...వృద్ధపిత యొక్కరుడు తప్ప నితరులెవరు/ లేరు తనవారానందగు వారాలనుచు**
> **ఎరిగియును నా నిరీక్షణము ఎవరి కొరకు"** (నిరీక్షణ.పుట.సం.2) అని సందేహిస్తుంది.

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_02.php

ఆ నిరీక్షణ ఫలితమన్నట్లుగా చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయి యుద్ధంలో పనిచేస్తూ జీవితం మీద విరక్తుడైన విజయుడనే యువకుడు ఒకసారి నది ప్రాంతానికి వస్తాడు. అతన్ని చూసి -

"...**అతడు తనవాడేయని భావించె గీత హృదయమునందున్**" (నిరీక్షణ.పుట.సం.5)

అక్కడ తొలిచూపుల్లోనే వారి మధ్య అనురాగం కలుగుతుంది. ఇన్నాళ్లుగా వ్యర్థం అనుకున్న తన నిరీక్షణ సార్థకమయ్యిందని గీత సంతోషించింది. చిన్నప్పటినుండి బంధుత్వ అనుబంధాలు ఎరుగని ఇరువురు తొలిచూపులోనే పరస్పర సాన్నిత్యాన్ని అభిలషిస్తారు. కానీ విజయుడు తన ఆశ తీరదని భావించి నదిలో దూకి ఆత్మహత్య చేసుకోవాలనుకుంటాడు. అతన్ని గీత రక్షిస్తుంది. ఒకరి గురించి ఒకరు తెలుసుకొని ప్రేమమయ జీవితాన్ని అర్థం చేసుకుని పరస్పర అనురాగభరితులవుతారు.

"**నీదు పరిచయంబు లభింపనేడపూర్వ/ మైన జీవితాపేక్షలీ యవనిలోని**

**భోగభాగ్యములన్నిటి పొందుకాంక్ష/ లుప్పతిలుతుండె...**" (నిరీక్షణ.పుట.సం.4) అని గీత అనురాగంతో మాట్లాడగా విజయుడు ఆత్మీయంగా దగ్గరికి తీసుకుంటాడు.

"**...అతి పవిత్ర ప్రేమ వెలయునట్లు/ చుంబనంబొనరించె నయ్యంబుజాక్షి**" (నిరీక్షణ.పుట.సం.8) ఇరువురు పరస్పరానురాగంతో ప్రకృతిలోలీనమై పరవశించిపోతారు.

విజయుని స్నేహితులు వచ్చి కర్తవ్యాన్ని గుర్తుచేయగానే "**ఈ వనలక్ష్మి సాక్షి మనమిద్దరమిచ్చట పెళ్లియాడినాము.... నన్ను మరచిపోవకుమెన్నటికైన వచ్చెదన్... నను బంపుము ప్రీతి తోడుతన్**" (నిరీక్షణ. పుట.సం. 9) అని యుద్ధానంతరం తాను తిరిగి వచ్చి నీ పవిత్ర సాహచర్యం పొందగలనని చెప్పి ఊరడించి వెళ్ళిపోతాడు.

స్త్రీ పురుషులను జంటగా కూర్చే వివాహ సంప్రదాయానికి హైందవధర్మంలో ప్రాధాన్యత ఎక్కువ. అయితే మానసికంగా ఇరువురు కలిసినప్పుడే భౌతికమైన సంప్రదాయానికి విలువుంటుంది. అలా మానసికంగా ఒక్కటిగా మెలగడమనేది అత్యంత ఆవశ్యకం. అలా అయితేనే ఆ జంట సంసారికజీవనం చక్కగా సాగుతుంది. ఇక్కడ విజయుని మాటల్లో మానసికంగా ఒక్కటైన మనకు భౌతికమైన వివాహ సంప్రదాయం అవసరం లేదని ప్రకృతి సాక్షిగా పరిణయం జరిగినట్టేనని భావించడంలో వారి నిర్మలిన ప్రేమ ద్యోతకమవుతుంది. ఇంటికి తిరిగి వచ్చిన గీత ఈ విషయాన్ని ఎవరికీ చెప్పకుండా విజయునితో తన భవిష్యజీవితాన్ని ఊహించుకొని ఉవ్విళ్లూరుతుంది. ప్రతిరోజు విజయుని కోసం నిరీక్షించి కృంగి కృశించిపోతుంది. కొంతకాలానికి తండ్రి మరణిస్తాడు. ఉన్న ఒక్క అనుబంధం కోల్పోయిన గీత విజయుని రాకకై పరితపించిపోతుంది. ఒకరోజు అతని స్నేహితుల వలన

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_02.php

విజయుడు యుద్ధంలో గాయపడి గీత కోసం పరితపించి పరితపించి మరణించాడని తెలుసుకుంటుంది. ఆ మాటలు విన్న గీత మిక్కిలి దుఃఖిస్తుంది.

**"నా నిరీక్షణము లీనాటికి వ్యర్థంబులై చనె స్వర్గంబునందు నుండి/ నా కొరకై నీవనారతంబును నిరీక్షణమొనర్చదవేమో…"** (నిరీక్షణ.పుట.సం.19) అని భావించి ఆత్మార్పణం చేసుకుంటుంది.

## అమలిన ప్రేమాస్పదం-గీత-విజయుల ప్రణయం:

బంధుత్వాలకు దూరమై ఒంటరిగా కలుసుకున్న యువతి,యువకుల ప్రేమకథతో కూడిన ఈ ఇతివృత్తంలో ఎక్కడ భౌతిక శృంగారభావన వర్ణించబడలేదు. పరస్పర ఆకర్షణ గురించి చెప్పినప్పటికీ అది ఆత్మీయానుబంధమే తప్ప శారీరక ఆకర్షణ కాదు. ఇరువురు అనుబంధం నిలబడాలని ఆరాటపడ్డారే కానీ అవకాశం వచ్చినప్పటికి శారీరక సుఖాన్ని కోరుకోలేదు. తనకు తెలియకుండానే మనసుకు కావాల్సిన ప్రేమ కోసం నిరీక్షించి, ఆరాటపడి ఆ బంధాన్ని కడవరకు నిలుపుకోవాలని కోరుకుంది గీత. కానీ విధివశాత్తు విజయునికి దూరమైంది. తాను కోరుకున్న అనుబంధం దక్కలేని లోకంలో ఉండలేక తనువు చాలించడం విషాదాంతం. కథ విషాదాంతమే అయినప్పటికీ కథనంలో ఒకరి కోసం ఒకరు ఎదురుచూసిన విధానాన్ని వర్ణించడం హృద్యంగా కనిపిస్తుంది. సదాశివ నవయువకుడిగా రెండుపదుల వయసులో రాసిన ఈ ఖండకావ్యంలో ఇంతటి ఉదాత్తమైన భావనలను చిత్రీకరించడం గొప్ప విషయం.

## ప్రాకృతిక ప్రేమ:

కాల్పనిక కథాంశం అయినప్పటికీ ఇందులో అమలినప్రేమాస్పద భావనను చక్కని ఆలంకారిక శైలిలో వ్యక్తం చేసాడు. **"అనిలసంచలితంబులగు శిరోజముల-నంచితరీతి కొప్పుగా చేర్చి చేర్చి/… కోమలాంగులచే కోసి కోసి/… వ్రాలెడు తేటుల తోలి తోలి…"** (నిరీక్షణ.పుట.సం.3) వంటి పద్యపాదాలు ప్రబంధ నాయికల సౌందర్యాన్ని గుర్తుచేస్తాయి. విజయున్ని తొలిసారి చూసిన గీత గురించి **"…ఆతని నవలోకించె నతిభీత హరిణేక్షణయై"** (నిరీక్షణ.పుట.సం.3) అని చెప్పడంలో ప్రబంధ నాయికల ముగ్ధత్వం కనిపిస్తుంది.

**"పిల్లగ్రోవిని స్వకల్పితరాగ తాళాల- వరలు సంగీతమవార్యలీల**
**పాడుచు పసుల కాపరులు పొలము నుండి – యాల దోల్కొని పల్లె కరుగుచుండ**
**కలకలారవములు గడలనించుచు పక్షు –లెరగొని గూండ్లకు ఎగురుచుండ**

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_02.php

**అర్కుండు ముదిమి మైన పరాశ దిరుగుచు-విశ్రామ స్థానంబు వెతుకుచుండ...**" (నిరీక్షణ.పుట.సం.3)

వంటి పద్యాలు స్వభావోక్తి అలంకారంతో వాస్తవిక పల్లె ప్రకృతిని అందమైన చిత్రంగా రూపు కట్టిస్తాయి. మనసును కథాగత పల్లెప్రాంతానికి తీసుకెళ్తాయి.

గీత-విజయుల అమలినమైన పవిత్రప్రేమను చూసి ప్రకృతి పరవశించింది. -

"**ప్రకృతి అంతయు నాయువ ప్రణయలీల/ లరసి ప్రమదంబు చెందినట్లయ్యె దలప**

**నగుమొగంబుల లేతీవలెగసి యప్పు/ డెలమి వంగి జోతలు సమర్పించుచుండె**" (నిరీక్షణ.పుట.సం.8)

గాలికి కదులుతూ వేలాడుతున్న తీగల చిగుర్లు వారి ప్రణయాన్ని చూసి ప్రణామాలు చేశాయని భావించడం ఉదాత్తమైన గొప్ప భావచిత్రం. చంద్రుడు అమృత బిందువులు కురిపించడం, పిల్లగాలులు పూలపొడి వర్షించడం, నదీ జలాలు ఉప్పొంగడం మొదలైన వర్ణనలు గీతా విజయుల అమలిన ప్రణయ రాగ పరవశత్వాన్ని, నిర్మలినమైన ఇటువంటి ప్రేమా సదా సర్వత్రా ఆమోదయోగ్యమని అంతరార్థాన్ని ప్రకటిస్తాయి.

## వియోగ శృంగార వైవిధ్యత :

విజయున్ని విడిచి ఉండలేక గీత విలపించినప్పుడు అతను -

"**...పూరుషుడు గాన చిత్తంబు పొదివిపట్టి/ తిరిగి యోదార్చె నిటువలె ధీరుడగుచు**" (నిరీక్షణ.పుట.సం.10) అని,

"**ప్రేయసి అనుమతిని బడసి మనసు వెనుకకు కాళ్లు ముందునకు సాగ**" (నిరీక్షణ.పుట.సం.13) విజయుడు బయలుదేరాడని చెప్పడంలో స్త్రీ పురుషుల సహజ స్వభావసిద్ధమైన మనోచాంచల్యము, భావగాంభీర్యాలు సహజంగా వ్యక్తమవుతాయి. విజయనికై నిరీక్షిస్తున్న గీతను ఎవరు అడిగినా సమాధానం చెప్పదు కానీ తన బాధలను -

"**...తన వెతల ప్రశ్నించినట్టి ప్రకృతిసతికిని; తనదు భావంబులందు మెలగు ప్రియవిజయునకును..**" (నిరీక్షణ.పుట.సం.16)

మాత్రమే చెప్పుకుందని చెప్పడంలో మాటలతో స్పందించే వారి కన్నా మనసుతో స్పందించే వారి పట్ల ఆత్మీయతాభావం ఎక్కువగా ఉంటుందని తెలుస్తుంది.

విజయుడు గీతను ఊరడిస్తూ "**... దుఃఖంబేల బేలా! సుసామాన్యంబీ యెడబాటు; ప్రేమకిదే సుమా గీటురాయారయన్**" (నిరీక్షణ.పుట.సం.11) అని చెప్పిన మాటలు పూర్వలాక్షణికులు చెప్పిన విప్రలంభ శృంగారభావనను మనుషులు దూరంగా

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_02.php

ఉన్నప్పుడే మానసికంగా మరింత దగ్గరవుతారనే మనోవిజ్ఞానశాస్త్రభావాన్ని వెల్లడిస్తాయి. భౌతికంగా దూరంగా ఉన్నప్పటికి ఇరువురి మధ్య సాన్నిత్యం కొనసాగడమే నిజమైన ప్రేమకు నిదర్శనమని, ఎడబాటు ప్రేమ స్వచ్ఛతను నిర్ధారించే గీటురాయని చెప్పడంలో ఉపమానాత్మకమైన ఉదాత్తత కనిపిస్తుంది.

**"హృదయ దయితుని ఎడబాసి యిందువదన / అఖిల లోకంబు తనకు శూన్యంబటంచు**

**తలచి వలపోత తానెంతొ కలుగుచుండె/ ప్రియ విరహతాపమునుభవవేద్యమగును**" (నిరీక్షణ. పుట.సం.14)

ఈ మాటల్లో విప్రలంబభావనతో కూడి, ఆత్మీయానురాగం వ్యక్తంచేస్తున్న నాయికరూపం మనసును ఆర్ద్రపరుస్తుంది. జీవితభాగస్వామికి దూరమైన వ్యక్తికి లోకమంతా శూన్యంగానే కనిపిస్తుంది. ఏ విషయమైనా దూరమైనప్పుడే దానిపట్ల వాంఛ మరింత అధికమవుతుంది. ఇష్టమైన వారికోసం ఎదురుచూడడం కూడా గొప్ప విషయమనే భావాన్ని వెల్లడించారు. ఇది అనుభవైకవేద్యమే తప్ప వర్ణించడానికి వీలుకాదని చెప్పిన మాటలు అక్షరసత్యాలు.

ఆశ లోకాన్ని నడిపిస్తుంది ఆశ లేకపోతే ఏ జీవికి భవిష్యత్తు జీవనమే ఉండదు. ఈ అంశాన్ని గురించి తెలియజేస్తూ -

**"అనవరత దుఃఖహతులైన జనులు భావి/ ఆశ చే దుఃఖవిస్మృతి నందుచుంద్రు**

**గతము, వర్తమానము దుఃఖయుతములైన/ భావి సుఖమందగలమని బ్రతుకవచ్చు**" (నిరీక్షణ పుట.సం.17)

అని చెప్పిన సదాశివ మాటలు క్లిష్టపరిస్థితుల్లో కూడా మనిషి జీవితాన్ని ముందుకు నడిపించే ఆశ ప్రాధాన్యతను తెల్పుతాయి.

**"కామ విరహిత సుప్రేమ కలితులగుచు/ అన్య లభ్యంబుగాని మహా సుఖంబు**

**గాంత్రు ప్రియజనుల్ తమ వియోగమున కూడ/ అతివ మన వియోగంబు దుఃఖార్ణమగునె"**

**"ఒనర ప్రియజనులెల్ల సంయోగ సుఖము/ పడయజాలరు కాల ప్రభావ గతిని**

**ముదిత కొన్నాళ్లు మనము సంయోగ సుఖము/ గాంచలేకున్న మన ప్రేమ కొంచెమవునె**" (నిరీక్షణ.పుట.సం.11)

పద్యాలలో సామల సదాశివ అమలిన ప్రేమభావన అభివ్యక్తమవుతుంది. కామమోహితమైన భౌతికశృంగారభావన కంటే మానసికమైన అమలిన ప్రేమభావన, విప్రలంబశృంగార భావన చాలా గొప్పది, అది స్త్రీపురుషుల ప్రేమలో ఉదాత్తమైనది ఉత్తమోత్తమమైనది అని తెలియజేస్తాడు.

**"అనిమేష నిరీక్షణముల/ యనవరతము చూచుచును రవంత విసుగు లే**

**క నిరాశ చెందబోక ప్రి/యుని చింతన చేయునితర మొల్లక మదిలోన్**" (నిరీక్షణ.పుట.సం.18)

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_02.php

అనే మాటలు భౌతికంగా ఒకరి దగ్గర మరొకరు ఉన్నప్పుడు పొందే ప్రేమ కన్నా దూరంగా ఉన్నా కూడా ఒకరి గురించి ఒకరు నిరంతర అనురాగంతో తాపత్రయ పడడం గొప్ప భావమని అది స్త్రీ పురుషుల బంధాన్ని మరింత బలపరుస్తుందని చెప్తాడు. దీనికి కొనసాగింపుగా స్త్రీ పురుషులు పరస్పరం **"...నీ ప్రేమయే నా హృత్కమలములో మెలగుచు కన్నుదోయిలో ఉండవలెన్"** (నిరీక్షణ.పుట.సం.11) అని భావించాలంటాడు. అప్పుడే పరస్పరానురాగం మరింత ఉన్నతమై ఆ బాంధవ్యం బలపడుతుందని ప్రగాఢంగా విశ్వసిస్తాడు.

## భౌతికాతీతమైన ప్రేమ భక్తి :

నిరీక్షణ ఖండకావ్యంలో గీత-విజయుల అమలిన ప్రేమాస్పదమైన కథతో పాటు అంబపాలి, మీరాబాయి ఖండికలలో కూడా అమలినప్రేమ సిద్ధాంతాన్ని వ్యక్తంచేశారు. బింబిసారుని వేశ్య అయినా ఆమ్రపాలి తొలుత - **"క్షణకాల వియోగమైన సైపనలవిగాకవర్ణ్యమగు బాధ కృషించెడునట్టి"** (నిరీక్షణ.పుట.సం.23) శారీరకసౌఖ్యమే అన్నింటికన్నా గొప్పదని భావిస్తుంది కానీ బుద్ధుని బోధనలు విన్న తర్వాత తన తప్పును తెలుసుకుంటుంది. శరీరయుక్తమైన పాపం కన్నా మనసుతో చేసిన పాపమే చెడ్డదని దాని నుండి ప్రాయశ్చిత్తం పొందాలని వేశ్యవృత్తిని విడిచిపెట్టి భిక్షుకిగా మారుతుంది. చిన్ననాటి నుండి కృష్ణ భక్తిలో పరవశించిపోయిన మీరాబాయి అంతఃపుర సకలసౌభాగ్యాలను, శారీరక సౌఖ్యాలను వదిలిపెట్టి బృందావనం చేరి కృష్ణుని ఆరాధించడంలో కనిపించే అమలిన భక్తి భావనను ఇందులో అత్యంత ఆత్మీయంగా వ్యక్తం చేశాడు.

## ముగింపు:

ఈ విధంగా నవయువకుడుగా ఉన్నప్పుడే సామలసదాశివ స్త్రీపురుష సంబంధాలను ఇంత ఉదాత్తంగా చిత్రించడంవిశేషం. సంప్రదాయధోరణిలో రాసిన ఈ రచనలో నవనవోన్మేషమైన ఇతివృత్తంతోపాటు, చారిత్రక అంశాలను ప్రబంధశైలితో మేళవించి తాను విశ్వసించిన అమలిన ప్రేమాస్పద భావాన్ని అందించారు. చిన్న చిన్న కారణాలతో మానవసంబంధాలు విచ్ఛిన్నమవుతున్న నేటి సమాజానికి సున్నితమైన అమలిన ప్రేమభావనలను ఆత్మీయంగా అందించింది నిరీక్షణ. ప్రేమ అనే భావన శారీరక అవధులు దాటి మానసికంగా ఎదగాలని విరహమైనా, వియోగమైనా, అది మనుషుల్ని వేరు చేస్తుందే తప్ప మనసుల్ని కాదనే భావాన్ని నిరీక్షణ ఖండకావ్యం ద్వారా వ్యక్తం చేసిన సదాశివ భావాలు సదా అనుసరణీయాలు.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_02.php

**ఉపయుక్తగ్రంథసూచి:**

1. గోపి. ఎన్. (సం.), వివేచన. ఆధునిక మహాకవులు అందించిన వారసత్వం, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం. హైదరాబాద్: 1996.
2. తెలుగు అకాడెమీ, తెలుగులో కవిత్వోద్యమాలు, హైదరాబాద్: 2006.
3. నారాయణ రెడ్డి. సింగిరెడ్డి. ఆధునికాంధ్ర కవిత్వం- సంప్రదాయములు, ప్రయోగములు. విశాలాంధ్ర పబ్లికేషన్స్. హైదరాబాద్: 1999.
4. సదాశివ సామల. నిరీక్షణము. హైదరాబాద్: 1952.
5. సదాశివ సామల. యాది హైదరాబాద్. విశాలాంధ్ర పబ్లికేషన్స్. హైదరాబాద్: 2005.

***

**గమనిక: ఈ పత్రికలోని వ్యాసాలలో అభిప్రాయాలు రచయితల వ్యక్తిగతమైనవి.**

**వాటికి సంపాదకులు గానీ, పబ్లిషర్స్ గానీ ఎలాంటి బాధ్యత వహించరు.**

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_03.php

# "సామల సదాశివ యాదిలో"

## "కళారత్న" డాక్టర్. సామల సదాశివ గారి జయంతి ప్రత్యేకసంచిక

(ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) సిద్దిపేట, సిద్దిపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం.)

# 3. తెలుగువారి అంజద్ సామల సదాశివ



**డా. యస్. మహేందర్**
తెలుగు సహాయచార్యులు, తెలుగు విభాగాధిపతి,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల(స్వ) సిద్దిపేట,
సిద్దిపేట, తెలంగాణ.
సెల్: +91 9642865013. Email: sheelammahender96@gmail.com

**వ్యాససంగ్రహం:**

ఉర్దూ సాహిత్య ప్రభావంతో తెలుగులోకి చేరిన కవిత రూపాలు రూబాయిలు, గజల్స్. తెలుగుసాహిత్యంలో రూబాయలకు గజల్స్ కు అంత ప్రాచుర్యం రావడానికి దాశరథి , సినారెల కృషి అనిర్వచనీయం. ఉర్ద కవులైన ఉమర్ ఖయ్యూం ,గాలిబ్, అంజద్ రూబాయలను, గజల్లను తెలుగులోకి అనువాదం చేసిన వారు వరుసగా దువ్వూరి రామిరెడ్డి, దాశరథి , సామల సదాశివలు. సామల సదాశివ అంజద్ రూబాయిలను తెలుగులోకి "అంజద్ రూబాయిలు" అని పేరుతో అనువాదం చేసినారు. సామల సదాశివ గారు సాహిత్యంలోనూ వ్యక్తిత్వంలోనూ అంజద్ గారికి దగ్గర పోలికలు ఉండడం వలన తెలుగువారి అంజద్ గా సామల సదాశివను చెప్పవచ్చును.

**Keywords:** అంజద్, అనువాదం, రూబాయి, ఉర్దూ, సామల సదాశివ.

## 1. ఉపోద్ఘాతం:

ఉర్దూ సాహిత్యప్రభావంతో తెలుగులోకి చేరిన కవిత రూపాలు రూబాయిలు, గజల్స్. తెలుగు సాహిత్యంలో రూబాయలకు గజల్స్ కు అంతప్రాచుర్యం రావడానికి దాశరథి, సినారెల కృషి అనిర్వచనీయం. ఉర్దూ కవులైన ఉమర్ ఖయ్యూం, గాలిబ్,అంజద్ రూబాయలను, గజల్లను తెలుగులోకి అనువాదం చేసిన వారు వరుసగా దువ్వూరి రామిరెడ్డి, దాశరథి, సామల సదాశివలు. సామల సదాశివ అంజద్ రూబాయిలను తెలుగులోకి "అంజద్ రూబాయిలు" అని పేరుతో అనువాదం చేసినారు. సామల సదాశివ

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_03.php

సాహిత్యంలోనూ వ్యక్తిత్వంలోనూ అంజద్ కి దగ్గర పోలికలు ఉండడం వలన తెలుగువారి అంజద్ గా సామల సదాశివను చెప్పవచ్చును.

## 2. ప్రధానవిషయం:

ఆకుపచ్చ అందమైన అడవులు కలిగి, తెలంగాణలో సహజ ప్రాకృతిక సౌందర్యంతో శోభాయమానంగా అలరారుతున్నజిల్లా అదిలాబాద్. గలగల పారుతున్న గోదావరినది ఒడ్డునవెలసిన జ్ఞానసరస్వతి కొలువైనజిల్లా. సరస్వత్యా స్తనద్వయంగా చెప్పబడ్డ సంగీత, సాహిత్యాలపై ఎనలేని ఆసక్తి కలిగి, చివరిదాకా వాటిపైన విశేష కృషిచేసిన స్మరణీయులు సామలసదాశివ. ఇటు సంగీత సాహిత్యాలు, అటు తెలుగు,ఉర్దూభాషలపై సమగ్రమైన లోతుపాతులు తెలిసిన సవ్యసాచి సామల సదాశివ.

సాహిత్యంలో రూబాయిలు, గజల్లు మౌలికంగా తెలుగు సాహిత్య ప్రక్రియలు కానప్పటికీ తెలుగుసాహిత్య ప్రక్రియలే అన్నంతగా కలిసిపోయి విశేష ప్రాచుర్యం పొందాయి. అందుకోసం కృషిచేసిన మహనీయులు దాశరధికృష్ణమాచార్యులు, సింగిరెడ్డి నారాయణరెడ్డిగార్లను ఈ సందర్భంగా తప్పకుండా తలుచుకోవాలి.

## 3. పూర్వ పరిశోధన:

తెలుగు గజళ్ళు—రూబాయిలు అనే పేరుతో పెన్నా శివరామకృష్ణ పుస్తకంగా తీసుకువచ్చినారు. ఇందులో తెలుగులోకి వచ్చిన ఉర్దూ కవితా రూపాలను, ఉర్దుకవూలను పరిచయం చేసినారు. అంతే కాకుండా తెలుగు వారు రాసిన గజల్లను రూబాయిలను గూర్చి చెప్పడం జరిగింది.

## 4. సమాచార సేకరణ:

అంతర్జాలములో దొరుకుతున్న సమాచారముతో పాటు సామల సమాల సదాశివ ముద్రితమైన పుస్తకాల ద్వారా సమాచారం సేకరించడం జరిగింది.

## 5. తెలుగులోకి అనువాదం చేసిన ఉర్దూ రచనలు:

తెలుగుసాహిత్యలోకానికి బాగా పరిచయమైన ఉర్దూకవులలో ఉమర్ ఖయ్యాం గాలిబ్ మరియు అంజద్. ఉమర్ ఖయ్యాం రూబాయిలను "పానశాల" పేరుతో దువ్వూరి రామిరెడ్డి తెలుగులోకి అనువాదం చేసినారు. కానీ ఆ రచన అనువాదమని అన్నట్లు

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_03.php

కాకుండా స్వతంత్ర కావ్యమా అనే విధంగా అనువాదం చేసారు. ఆ తర్వాతగాలిబ్ రాసిన గజళ్ళను దాశరథి“గాలిబ్ గీతాలు” పేరుతో అనువాదం చేసి, తెలుగువారికి ఉర్దూ కవిత్వమాధుర్యాన్ని అందజేసినారు. అనంతరం అంజద్ రాసిన రూబాయిలను భావదోషం లేకుండా కవితాత్మకంగా “అంజద్ రుబాయిలు” అనే పేరుతో అనువాదం చేసినవారు సామలసదాశివ. అలా తెలుగుసాహిత్యంలో దువ్వూరి, దాశరథి, సామలసదాశివ ప్రత్యేకకవులుగా చెప్పుకోవచ్చు. సినారె, తిరుమలశ్రీనివాసాచార్యులు, ఏనుగునరసింహారెడ్డి, రెంటాల, దాశరాథులబాలయ్య లాంటివాళ్ళు ఈమధ్యకాలంలో గజల్లను రూబాయిలను స్వతంత్రంగా రాస్తున్నారు.

తెలుగువారికి ఉర్దూ కవితామాధుర్యాన్ని అందించిన ఉమర్ ఖయ్యాం పర్షియన్ దేశస్థుడు. గాలిబ్ ఉత్తర భారతదేశానికి చెందినవారు. అంజద్ హైదరాబాదుకు చెందిన ఉర్దూకవి. ఉర్దూసాహిత్యంలో జాతీయకవిగా పేరెన్నిక కలిగిన గొప్పకవి. ఉమర్ ఖయ్యాం రుబాయిలను దువ్వూరి వారు అనువాదంచేసి అతని పేరు రాకుండానే పానశాల అని పేరుపెట్టినారు. గాలిబ్ గజల్లను దాశరథికృష్ణమాచార్య అనువాదం చేస్తూ గజళ్ళను గీతాలుగా భావించి ‘గాలిబ్ గీతాలు’ పేరుతో వెలువరించడం జరిగింది. కానీ సామలసదాశివ అంజాద్ రుబాయిలను తెలుగులో అనువాదం చేసి సూటిగా భావగ్రహణ కలిగే విధంగా “అంజాద్ రుబాయిలు” అని పేరు పెట్టడం ఇక్కడ ప్రత్యేకంగా చెప్పుకోవచ్చు. తెలంగాణకు చెందిన ఉర్దూకవి రూబాయిలను తెలంగాణకు చెందిన సామలసదాశివ అనువదించడం ద్వారా మూలకవి స్థానీయ భావపరంపరను ఏమాత్రం తగ్గించకుండా రసాత్మకంగా అందించడానికి అవకాశం కలిగింది.

అంజద్ హైదరాబాదులో పుట్టి పెరిగినవారు. మూసివరదలలో మొత్తం కుటుంబాన్ని కోల్పోయి సూఫితత్వం అలవర్చుకొని రూబాయిల ద్వారా తన భావాలను కవితాత్మకంగా అభివ్యక్తికరించినారు. హైదరాబాదుకు చెందిన కొంతమంది ఉర్దూకవులతో ముషాయిరా నిర్వహించి ఆలిండియా రేడియో ద్వారా సంగీత, సాహిత్య అభిమానుల మనసు దోచుకోవడమే కాకుండా తెలుగువారిని ఆకట్టుకునే విధంగా కచేరీలు నిర్వహించి, వారిని అనువాదకులుగా ప్రేరేపనకు పరోక్షకంగా కారకుడైనారు అంజాద్. అట్ల ముషాయిరాలాకు హాజరైన వారిలో దాశరథి, సినారె, సామలసదాశివ గార్లు ఉన్నారు.

సామలసదాశివ ఉపాధ్యాయునిగా వృత్తి నిర్వహిస్తూనే, కాల్పనికవాదంతో నిరీక్షణ, ఆమ్రపాలి, మీరాబాయిలాంటి ఖండకావ్యాలు రచించినారు. శ్రీసాంబశివశతకం రాసి తన భక్తి ఆధ్యాత్మికతత్వాన్ని చాటినారు, వివిధపత్రికలలో ముచ్చట్ల రూపంలో రాసిన వ్యాససంకలనాన్ని “యాది” పేరుతో పుస్తకంగా తీసుకువచ్చినారు. ఉమ్రీలు రాసిన ఉర్దూకవుల గురించి తెలియజేసే వ్యాసాలను “మలయమారుతాలు” పేరుతో రచించారు. హిందుస్తానీరాగాలను, ఘరానాలను ఉత్తరభారతదేశపు సంగీతబాణీలను తెలుగువారికి అందజేసినప్రయత్నమే వారి “స్వరలయలు”. దీనికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం అందుకున్నారు.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_03.php

అనువాదకుడిగా సామల సదాశివ అంజద్ రూబాయిలను ఉర్దులోకి అనువదించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తమ అనువాదకుడిగా పురస్కారం అందుకున్నారు.

ఆకాశవాణి ద్వారా అంజద్ రూబాయిలను విని వాటిని తెలుగువారికి అందించాలని తపనతో, ఆదిలాబాదు లోని ప్రముఖ ఉర్దూ ఉపాధ్యాయునితో అంజాద్ అనుమతి తీసుకొని తెలుగులోకి అనువాదం చేసినారు. అంజద్ ఎన్నో రూబాయిలను రాసినప్పటికీ ఆణిముత్యాలు లాంటి వంద రూబాయిలను ఉర్దులోకి అనుసృజన చేసినారు.

## 7. సాహిత్యంలో పోలికలు:

**"తిర్యాఖ్ హై యజహెర్ హై మాలుమ్ నహీ**
**యే సాంప్ హై యాలహెర్ హై మాలుమ్ నహీ**
**ఆజాద్ కియా అజల్ నే ఖైదే-గమ్ సే**
**ఏ మెహెర్ హై యా, ఖహేర్ హై మాలుం నహీ"** అనే రూబాయిని సామల ఈ విధంగా అనువాదం చేసినారు.

**"ఇది యమృతమో కాక విషంబో యెరుగలేను**
**ఇది యురగమో తరంగమో ఎరుగలేను**
**మృత్యువీ బాధయను బంధమేల జేసె**
**ఇది దయయో కాక కోపమో ఎరుగలేను"**

ఏభావము ప్రస్ఫుటించాలని అంజాద్ రూబాయి ఉర్దూలో రాసినారో అంతే భావం ప్రస్ఫుటించాలని తెలుగు లోకి అనువాదం చేసిన విధానం ప్రశంశనీయం. ఇలాంటి అనువాద నైపుణ్యాలు భాషలో లోతుపాతులు, నుడికారాలు తెలిసినవారికే సాధ్యమవుతాయి.

**తంత్రులెటు మ్రోగు నంగుళి తాకు లేక?**
**వెన్నెలలు కాయునెట్లు రే వెలుగు లేక?**
**నీవు లేకున్న నెట్లుందు నేను అయిన?**
**బుద్బుదంబెట్లు పొడమునంబువులులేక?** (పెన్నా శివరామకృష్ణ తెలుగు గజళ్ళు- రూబాయిలు పుట. 41)

మూడు వివిధ సంబంధాలు లేని అంశాలను 1,2,4, పాదలల్లో ప్రయోగించి 'నీవు లేకున్న నెట్లుందు నేను అయిన?' 3వ పాదముతోనె వెల్లడవముతోనే రూబాయికి భావాన్ని స్ఫురింపజేస్తుంది. మిగిలిన మూడు పాదాలతోపాటు, ఆ మూడు పాదాలను

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_03.php

అనుసంధించే మూడవ పాదమూ ప్రశ్నార్థకమే కావడం ఈ రుబాయీని కవితాత్మకం చేసిన మరో 'సమత' తాను 'తంత్రి' అయితే 'అంగుళి', తాను 'వెన్నెల' అయితే 'చంద్రుడు', తాను 'బుద్బుద' మయితే 'నీరు' ఆ పరమాత్మయేననే భావాన్ని కవితాత్మకంగా వ్యక్తీకరించిన రుబాయీ ఇది. రుబాయీలో 1, 2, 4 పాదాలలో ఉండే రదీఫ్. కాఫీయాలుపై తేటగీతిలోనూఉన్నాయి. 1, 2, 4 పాదాలలోని చివరి పదమైన 'లేక' రదీఫ్, దీనికంటే ముందున్న'నాకు', 'వెలుగు' 'అంబువులు' అనే పదాల చివరి 'ఉ' కారాంత హల్లులు కాఫీయాలు. తేటగీతి పద్యంలో రుబాయీని ఆవిష్కరించటం సదాశివ విలక్షణత.( పుట సంఖ్య 41, పెన్నా శివ రామ కృష్ణ తెలుగు గజళ్ళు-రూబాయిలు )

**౮. వ్యక్తిత్వంలో పోలికలు:**

1950లో ఎగ్జిబిషన్ మైదానంలో జరుగుతున్న ఆల్ ఇండియా ఉర్దూ ముషాయిరా సమావేశానికి అంజద్ అధ్యక్షులుగా ఉన్నారు. ఆ సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చిన హైదరాబాద్ నిజాం నవాబు సభలో ఉన్నారు. అంజద్ మాట్లాడుతున్న సందర్భంలో నిజాం నవాబు సభా మర్యాదలు పాటించకుండా మధ్యలో మాట్లాడుతుండడం చూసి ఇబ్బంది పడిన అంజద్ నవాబు అని కూడా చూడకుండా "ఇలాంటి రాచకార్యములు కలిగిన వారు సభకు రానవసరం లేదని" ముక్కుసూటిగా ముఖం మీదనే చెప్పేస్తాడు. అలా నిక్కచ్చిగా చెప్పే వ్యక్తిత్వం సామల సదాశివలో గూడా కనిపిస్తుంది. (సదాశివ సామల యాది, పుట. 63)

కరీంనగర్లో ఒక సాహిత్య సమావేశానికి సామల సదాశివ ముఖ్యఅతిథిగా వెళ్ళినపుడు ప్రారంభ సమావేశంలో ప్రముఖ రాజకీయనాయకుడు మాట్లాడి సభను వదిలేసి వెళ్లబోతాడు. అప్పుడు సామలసదాశివ కల్పించుకొని "మీరు మాట్లాడినంత సేపు మేము ఓపిగ్గా విన్నాము. మేము ఉపన్యిస్తున్నప్పుడు మీరు కూడా వినాలి కదా" అని సూటిగా చెప్పాడు. అది విన్న ఆ రాజకీయ నాయకుడు చివరిదాకా విని సామల సదాశివ యొక్క గొప్పతనాన్ని, వ్యక్తిత్వాన్ని తెలుసుకొని నివ్వెర పోయాడు. ఈ విధంగా అంజదు, సామల సదాశివ కవిత్వమే కాదు, వ్యక్తిత్వంలో కూడా నిక్కచ్చిగా ముక్కుసూటిగా చెప్పే లక్షణాలు పోలికలుగా కనిపిస్తాయి.

**౯. పరిశోధన ఫలితాలు:**

ఇలా అనువాదం చేయడం వలన ఒక భాష మాధుర్యంతో పాటు సంస్కృతి, ఆచార వ్యవహారాలు వేరే భాషలోకి వచ్చి చేరుతాయి. అనువాదాల వలన జాతీయ సమగ్రతను ప్రోత్సహించినట్లవుతుంది.తులనాత్మక అధ్యయానానికి ఉపకరిస్తుంది.

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_03.php

### 10. ముగింపు:

ఈ విధంగా ఒకరి ఆలోచన విధానం ప్రవర్తన ఇంకో వ్యక్తితో కలిసినప్పుడు మాత్రమే వారు మానసికంగా దగ్గరవుతారు. అట్లా దగ్గర అయిన వాళ్లు. అంజద్ మరియు సదాశివలు. సామల సదాశివ అంజద్ రూబాయలను కేవలం అనువాదంగా కాకుండా భావాత్మకంగా ముమ్మూర్తులా అంజద్ కవితాభావనలను తెలుగులో అంజద్ రుబాయీలు గా అనువాదం చేసి "తెలుగువారి అంజద్ గా సామల సదాశివ" గుర్తుండిపోయారు.

### 11. ఉపయుక్తగ్రంథసూచి:

1. సదాశివ సామల, యాది హైదరాబాద్. విశాలాంధ్ర పబ్లికేషన్స్ 2005, హైదరాబాద్.
2. సదాశివ సామల – రాజవర్ధన్ సామల తెలుగు అకాడమి-2017, హైదరాబాద్
3. సదాశివ సామల వికీపిడియా
4. శివరామకృష్ణ పెన్నా తెలుగు గజళ్ళు – రూబాయిలు-ప్రపంచ తెలుగు మహా సభలు-2012 తిరుపతి తెలుగు విశ్వ విద్యాలయం ప్రచురణ.

***

గమనిక: ఈ పత్రికలోని వ్యాసాలలో అభిప్రాయాలు రచయితల వ్యక్తిగతమైనవి.
వాటికి సంపాదకులు గానీ, పబ్లిషర్స్ గానీ ఎలాంటి బాధ్యత వహించరు.

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_04.php

# "సామల సదాశివ యాదిలో"

## "కళారత్న" డాక్టర్. సామల సదాశివ గారి జయంతి ప్రత్యేకసంచిక

(ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) సిద్ధిపేట, సిద్ధిపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం.)

# 4. మలయమారుతాలలో సదాశివ సంగీతఝరులు



**చక్రహరి రమణ**
తెలుగు అధ్యాపకులు
ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) సిద్ధిపేట,
సిద్ధిపేట, తెలంగాణ.
సెల్: +91 9247226292. Email: ramana.chakrahari@gmail.com

**వ్యాససంగ్రహం:**

సామల సదాశివ రచించిన మలయమారుతంలోని విద్వాంసుల, సంగీతజ్ఞుల పరిచయాల, సంగీత స్వరాల గురించిన అంశాలు, పత్రికలలో, రేడియోలలో, టీవీలలో హిందుస్తానీ సంగీత ముచ్చట్లు, వాయిద్యాల గురించిన ప్రస్తావన.

**Keywords:** పరిచయం, సంగీత విద్వాంసుల అనుభవాలు, రాగాలు, హిందుస్తానీ రాగం

### 1. ఉపోద్ఘాతం:

**"ఎక్కడిది హనుమాజీపేట**

**ఎక్కడయా ఈ ఎర్రకోట**

**భావ సూత్రం తోడ రెంటికి**

**బంధమేసితినే"** (యాది, పుట -111)

అంటూ ముత్యాలసరంలో కవి కోసం చలిని, ఈదరగాడుపులను లెక్కచేయలేదు భావజాలం. పల్లె పట్నం అనే తేడాలు లేకుండా ప్రాంతమేదైనా ఆలోచనలలోకి యాదికి రావలసిందే అని తెలుస్తుంది.

వేద వాఙ్మయం లో వేదాంగాలలో ముఖ్యమైనది శిక్ష. భాషకు, ఉచ్చారణకు సంబంధించి సరైన మార్గాన్ని నిర్దేశించేది శిక్షా శాస్త్రం(సంస్కృత సాహిత్య చరిత్ర,పుట-60). అందులో నారదీయశిక్ష గాంధర్వ గానానికి ఇటు లౌకిక గానానికి మధ్యస్థంగా ఉంటుంది(కర్ణాటక సంగీత చరిత్ర,పుట-5).వీటిని బట్టి చూస్తే, ఆనాటి నుండి ఈనాటి వరకు సంగీతం చిన్న నుండి పెద్ద వరకు, పల్లె

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_04.php

నుండి పట్నం వరకు విస్తరించి ఉందని చెప్పవచ్చు. భారతీయ అలంకార శాస్త్రాలలోనూ మొదటిది భరతుని యొక్క నాట్య శాస్త్రమని, ఇది ప్రాచీన కాలంలోని నాట్య మరియు సంగీత స్వరూపాన్ని, నాటక ప్రదర్శన క్రమాలకు సంబంధించి అన్ని లక్షణాలను తెలుపుతుందని, అలంకార శాస్త్రాల వల్ల తెలుస్తుంది. సంగీత విషయాలతో పాటు వాద్య విషయాలను మరియు తన కాలంలో ఉన్నటువంటి గాంధర్వ గానం గురించి వివరించిన గ్రంథమే భరతుని నాట్య శాస్త్రం.

సాహిత్యం, సారస్వతం, వాఙ్మయం ఈ మూడింటిని పర్యాయపదాలుగా వాడుతారు (తెలుగు సాహిత్య చరిత్ర-పుట 1). ఇందులో వాఙ్మయం అనేది విస్తృతమైనది. మరియు వాక్కుతో కూడుకున్నది. సాహిత్య సారస్వతాల కలయికనే వాఙ్మయం అలాంటి వాఙ్మయం సంగీతమయమైనదిగా ఉంటే శ్రవణానందాన్ని కలిగిస్తుంది. శ్రవణానందభరితమైన సంగీతం హృదయోల్లాసాన్ని కలిగిస్తుంది. ఉత్సాహ పూరితమైన హృదయం ఉంటే ఆరోగ్యకరమైన మనుగడ కొనసాగించవచ్చు.

సంగీతం తెలిసిన వారికి సాహిత్యం తెలియకపోవచ్చు. సాహిత్యం తెలిసిన వారికి సంగీతం తెలియకపోవచ్చు(కర్ణాటక సంగీత చరిత్ర-పుట 19). ఈ రెండు తెలిసిన వారు తక్కువగానే ఉంటారు. సంగీత విద్వాంసులు కొందరు తాము నేర్చుకున్న రాగాల పేర్లు స్వరాల పేర్లు మాత్రమే చెప్పి వూరుకుంటున్నారు. వాటి పుట్టుకను, పూర్వ వైభవాన్ని తెలపడం లేదు. వాటి పుట్టు పూర్వోత్తరాలను ఎంతో కొంత చెప్పినట్లయితే సంగీతం నేర్చుకునే వారికి కొత్త ఉత్సాహం కలుగించినట్లవుతుంది.

సంగీతం నేర్చుకునే ప్రతి ఒక్కరు సంగీత విద్వాంసులకు సరిసమానంగా నిలవాలనే ఆశ ఉంటుంది. అలాంటివారు సంగీతంలో ప్రశస్తినొందిన వారి గురించి, వారి అనుభవాల గురించి తెలుసుకున్నట్లయితే సంగీతభ్యసన ఎన్నోరెట్లు అభివృద్ధవుతుందనే ఆలోచనతోనే, సంగీత విద్వాంసుల అనుభవాలు, వారి అభ్యసనా విధానాన్ని, సంగీతంలో ఉండే మెళకువలను తెలుపుతూ, సంగీత స్వరాలను కురిపించి, వినిపించి, మైమరిపించి సంగీతములో ఉయ్యాలలూగించి తన మలయ మారుతాల ద్వారా చల్లగాలులు వీయించిన వారు సామల సదాశివ. హిందుస్థానీ సంగీత విద్వాంసుల పరిచయాలను వ్యాసరూపంలో రాస్తూ ఆంధ్రప్రభ వార పత్రికలో మలయ మారుతాలు అనే ధారావాహికగా ప్రచురించారు (సామల సదాశివ-పుట 18). తాను హిందుస్తానీ సంగీతాన్ని, అందులోని తన్మయత్వ రాగాలను, ఆ రాగాలకు అనుబంధంగా ఉన్న ఎంతోమంది సంగీత విద్వాంసులను, వారితో సంబంధం ఉన్న వ్యక్తుల గురించి పరిచయం చేసి ఎందరో సంగీత కళాకారుల హృదయాలకు దగ్గరైన వారు సామలసదాశివ.

సామల సదాశివ తన మలయ మారుతాలలో సంగీతం మహాసముద్రమని, దానిని దాటడం అంత తేలికైనది కాదని సంగీతంలో సాహిత్యం, సాహిత్యం లో సంగీతం ఉన్నదని వాటిని కాపాడుకోవడం మన బాధ్యత అని అన్నారు (మలయ మారుతాలు - పుట 86). అంతేకాకుండా "నా బయోడేటా లో ముచ్చటించుకోదగిన ముఖ్యాంశాలు ఏమున్నాయి. 1950లో సురవరం ప్రతాపరెడ్డి

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_04.php

పద్యాలు వద్దు వచనం రాయండి. అంటే వచనం రాస్తున్నాననే ప్రయత్నం చేస్తున్నా" నని (మలయ మారుతాలు – పుట 10) అంటూ సంగీతమయమైన రాగాల మలయ మారుతాన్ని రచించారు. అందులో మనకు పరిచయం చేసిన వారిలో ఒకరిద్దరి గురించి చర్చించుకుందాం.

## 2. గోహర్ జాన్:

హైదరీజాన్ ఠుమ్రీ దాద్రాలు పాడే వారిలో మేటి. తన తర్వాత ఠుమ్రీ దాద్రాలు పాడే వాళ్లలో అంత గొప్ప వాళ్ళు ఇక ఉండరు అనుకునే సమయంలో మలికా జాన్ తన కూతురు గోహర్ జాన్ తల్లి కూతుర్లు ఇద్దరు హైదరీజాన్ ను మరిపించే విధంగా ముందుకొచ్చారు. విక్టోరియా అనే తాను ముసల్మానును వివాహమాడి ఇస్లాం మతంతో మలికాజాన్ అయింది. తన కూతురు కూడా ఠుమ్రీ గానంలో, అందంలోను, అటు కంఠమాధుర్యంలోను, సంగీతంలోను కళావంతులందరినీ మించిపోయింది. తాను సాయంత్రం బగ్గిలో కూర్చుని షికార్లు చేస్తూ ఉంటే ఓ ఇంగ్లీష్ ఆఫీసర్ సెల్యూట్ చేసి తాను పెద్దాఫీసర్ భార్య కాదని తెలిసి ఆమె గాయని అని వెయ్యి రూపాయల జరిమానా వేశారు.

ఆ విధంగా ప్రతిరోజు వెయ్యి రూపాయల జరిమానా కడుతూ బగ్గీలో తిరిగేదని సామల సదాశివ మలయమారుతంలో అంటారు. అంతే కాకుండా గాంధీజీకి స్వాతంత్ర పోరాట సమయంలో చాలా డబ్బు అవసరం అయ్యి, గోహర్ జాన్ దగ్గర లక్షల కొద్ది డబ్బుందని, బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఎదిరించిందని విని ద్రవ్య సహాయం కోసం పంపిస్తే గాంధీజీనే స్వయంగా రమ్మని తన ఇంటిని పవిత్రం చేయమంటుంది (మలయ మారుతాలు - పుట 18). తర్వాత మౌలానా షౌకత్ అలీని పంపిస్తే అతని మీద గౌరవంతో పాతికవేలిచ్చి సత్యం తప్పని మహాత్ముడు తన ఇంటికి రాలేదని బాధను వ్యక్తం చేసింది. వారవధూ వివేచన్ అనే గ్రంథాన్ని రచించిన పండిత్ గోస్వామి ఆ తల్లీకూతుళ్లను రెండు సార్లు దర్శించుకొని, సంగీత శాస్త్ర రహస్యాలను, ఠుమ్రీ చరిత్రను తెలుసుకున్నట్లు తన గ్రంథంలో రాసుకున్నాడు (మలయ మారుతాలు– పుట20) .

ఒక గాయని లక్షల కొలది ధనాన్ని సంపాదించి, సంస్థానాధీశుల భార్యలకు, రాణులకు, రాజ బంధువులకు మాత్రమే బగ్గీలల్లో తిరిగే అధికారం ఉన్న సమయంలో వారందరికీ సమానంగా బగ్గీలో తిరుగుతూ, అవసరమైతే వెయ్యి రూపాయల జరిమానా కడుతూ, మహాత్ముడికి కూడా సహకారం అందించి ఆదర్శంగా నిలిచిన విద్యాంసురాలని సామల సదాశివ మలయ మారుతాల వల్ల తెలుస్తుంది.

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_04.php

**3. విద్యాధరీ దేవి:**

నీలం నగర్ మహారాజు వద్ద అంతరంగిక కార్యదర్శి కిషన్ సింగ్ చావ్ డా తన స్నేహితుడు కెప్టెన్ జంగ్ బహదూర్ సింగ్ తో కలిసి రైలులో లక్నో నుండి కలకత్తా బయలుదేరాడు. ఒక స్టేషన్లో సుమేర్ ఘడ్ మహారాజు తన అంతరంగికుడైన కర్నల్ గిరిరాజ్ సింగ్ తో కలిసి కిషన్ సింగ్ చావ్ డా ఎక్కిన కంపార్ట్మెంట్లోకి వస్తాడు. ఒకరికొకరు అభివాదాలు పూర్తయ్యాక టేబుల్ మీద నాలుగు గ్లాసులు, విదేశీ విస్కీ, సీసాలు పెట్టి ఐస్ నింపిన థర్మాస్ తీసి సిద్ధం చేశాడు. మహారాజు దానిని తిరస్కరిస్తాడు. అలా వద్దనే వాళ్ళు ముఖ్యంగా మహారాజులలో ఎవరు ఉండరు. కారణం ఏంటని అడిగితే మహారాజు బనారస్ లో ఉండే గొప్ప గాయకురాలైన విద్యాధరీ దేవి నోట గీతగోవిందం వినడానికి వెళ్తున్నానని చెప్తాడు (మలయ మారుతాలు - పుట 24).

ఎన్నాళ్ళనుండో కష్టపడితే ఇప్పుడు అవకాశం లభించిందని, మద్యం సేవించిన వాళ్ల ముందు తాను గీత గోవిందం పాడదని అన్నాడు. ఇలాంటి అవకాశం తమకి కూడా కలిగించమని ప్రాధేయపడి మహారాజ్ తో కలిసి విద్యాధరీ దేవి వద్దకు వెళ్తారు. గీత గోవిందం వింటూ తన్మయత్వం పొందాలనే కోరికతో అలవాటుగా మారిన కోరికలను సైతం దూరం చేసుకొని సంగీత విలువలను తెలియచేశారు సామల సదాశివ.

**4. సిద్దేశ్వరీ దేవి:**

నీలం నగర్ మహారాజు కుమారుని వివాహం నేపాల్ రాజు కుమార్తెతో జరుగుతుంది. ప్రయాణ సమయంలో గాయనీ గాయకుల గానాన్ని, నర్తకీ నర్తకుల నాట్యాన్ని ఏర్పాటు చేశారు. వివాహనంతరం సంస్థానాధీశుల సంతోషం కోసం సిద్దేశ్వరి దేవి పాటకచేరిని ఏర్పాటు చేశారు. గంభీరమైన గాత్రముతో జయజయవంతి రాగములో, పహాడీ రాగంలో ఆలపిస్తుంది. కానీ ఆమె రాగం ఎంతకు ముందుకు సాగడం లేదు. ఎందుకంటే రాజభవనానికి కొంత దూరాన ఉద్యానవనములో బ్యాండ్ ట్రూప్ ను చేతిలోని చిన్న కర్రను ఆడిస్తూ తిలక్ కామోదు గత్ వాయిస్తున్నాడు. తిలక్ కామోదు శక్తివంతమైన రాగం. గత్ కు డైరెక్షన్ ఇస్తున్న వాడు ఉస్తాద్ అల్లాయుద్దీన్ ఖాన్. తిలక్ కామోదు స్వరాలు గాలిలో తేలి పహాడీ స్వరాలను అడ్డుకుంటున్నాయి. సిద్దేశ్వరి దేవి పాట ఆపేసి ఉద్యానవనం లోకి వెళ్లి చూస్తుంది. ఉస్తాద్ అల్లాయుద్దీన్ ఖాన్ ఈ లోకాన్ని మర్చిపోయి ధ్యానములో తిలక్ కామోదు వాయింప చేస్తున్నాడు. గత్ పూర్తి కాగానే చేతి కర్రను దించి చూస్తే అశ్రునయనాలతో నిల్చున్న ఆనాటి మేటి గాయని సిద్దేశ్వరి దేవి కనిపిస్తుంది (మలయ మారుతాలు - పుట 27).

వెంటనే అతని పాదాల మీద తలవాల్చింది. ఉస్తాద్ అల్లాయుద్దీన్ ఖాన్ కొంత ఆశ్చర్యపడి, మందహాసం చేస్తాడు.తిలక్ కామోదు స్వరాల్లో నా పహాడీ తోవతప్పింది నేను పాడలేను అని చెప్తుంది. సంగీతమయమైన రాగాలు మనుష్యుల మనసులను

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_04.php

తేలియాడజేస్తాయని చెప్పడానికి సామల సదాశివ మలయ మారుతంలోని ఈ సంఘటనను నిదర్శనంగా చెప్పవచ్చు. ఈర్ష, అసూయ,అహంలను సంగీతం దూరం చేసి మానసికోల్లాసాన్ని కలుగజేసి, చక్కటి ఆత్మీయతను సంగీతం ద్వారా పెంపొందించుకోవచ్చని తెలుస్తుంది.

### 5. ఠుమ్రీ:

ఠుమ్రీ అనేది నృత్యానికి సంబంధించిన ప్రక్రియ.ఠుమ్రీ 19వ శతాబ్దంలో పూర్తి లక్షణాలతో రూపురిద్దుకున్నది. ఠుమ్రీ గానం భావ ప్రదర్శనకు ప్రముఖ స్థానం. ఠుమ్రీల అభినయంలో రాగ తాళాల కంటే భావానికే ఎక్కువ ప్రాధాన్యం. ఠుమ్రీలు రాధాకృష్ణుల ప్రేమను శృంగారాన్ని వస్తువుగా తీసుకుంటారు. రాధాకృష్ణుల పేర్లు లేకుండా నాయికా నాయకుల శృంగారాన్ని మాత్రమే స్వీకరిస్తారు. శృంగార రస ప్రధానమైన ఈ ఠుమ్రీ జావళులతో పోల్చకూడదు. ఠుమ్రీలో 14 మాత్రలు, దీప్ చాందీ తాళంలో తబ్లా పక్కవాద్యంతో గానం చేస్తారు. దీన్ని 'హోరో ఠుమ్రీ' అని అంటారు(మలయ మారుతాలు – పుట79).

సామల సదాశివ హిందుస్తానీ సంగీతంలో ఠుమ్రీ ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నదని ప్రస్తావించిన అంశాన్ని పరిశీలిస్తే, ఠుమ్రీ కచేరీలు చేసేవాళ్లలో ముఖ్యులుగా పద్మశ్రీ, పద్మభూషణ్ అవార్డులు పొందిన సిద్దేశ్వరి దేవి, బేగం అఖ్తర్, రసూల్ భాయ్, బడే మోతీబాయ్, గిరిజాదేవి మొదలైన వారు. రాజస్థానాలలో ప్రదర్శనలు ఇచ్చినవారు బిందాదీన్ మహారాజ్, కాల్కా మహారాజ్, అచ్చన్ మహారాజ్, శంభూ మహారాజ్ సోదరుల గురించు తెలుస్తుంది. ఠుమ్రీ వైష్ణవ భక్తి తత్వం, వైష్ణవ భక్తి సంప్రదాయం.

### 6. గీత గోవిందం:

జయదేవుడు సంస్కృతంలో రచించిన కావ్యం గీత గోవిందం.ఇందులో 12 భాగాలు, 83 గీతలున్నాయి. దీనినే అష్టపదులు అని కూడా అంటారు. ఎనిమిది శ్లోకాలు కలిగి ఉన్నవి అష్టపదులు. ఇది రాధాకృష్ణుల మధ్య ప్రేమను, విరహాన్ని వర్ణిస్తుంది (మలయ మారుతాలు – పుట25). ఈ అష్టపదులు ఎక్కువగా ప్రబంధాలల్లో కనిపిస్తాయి.జయదేవుడే కాకుండా పింగళి,పాండురంగారావ్, కపిలుడు,వాత్సాయనుడు మొదలైన వారు కూడా గీత గోవిందాలను రచించారు.

### 7. జయజయవంతి రాగం:

సిద్దేశ్వరి దేవి ఆలపించిన జయజయవంతి రాగం యొక్క ప్రస్తావన ప్రాచీన భారతీయ శాస్త్రీయ గ్రంథాలలో లేదు. జయజయవంతి రాగాన్ని సాయంత్రం ఆరు నుండి తొమ్మిది గంటల మధ్యలో పాడుతారు.కర్ణాటక సంప్రదాయంలో దీనిని రాగ

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_04.php

ద్విజయంతి అని అంటారు (కర్ణాటక సంగీత చరిత్ర-పుట 32). ఈ రాగాన్ని జయజయంతి అని కూడా అంటారు. జయజయంతి రాగం మధురంగా ఉంటుంది. పాడటం చాలా కష్టం.

### 8. పహాడీ రాగం:

జానపద సంగీతం ఆధారంగా ప్రసిద్ధి చెందిన రాగం పహాడీ రాగం. ఈ పహాడీ రాగం హిమాలయాల పర్వత ప్రాంతం నుండి పుట్టింది. హిందీ సంగీతంలో బాగా ప్రాచుర్యం పొందిన రాగం పహాడీ రాగం.ఇది కొన్నిసార్లు బహుళ ప్రతిధ్వనులను అనుకరిస్తుంది. దిగువ మరియు మధ్య అష్టపదాలలో పాడబడుతుంది. జానపద సంగీతం యొక్క సాంస్కృతిక వారసత్వాన్ని వెదజల్లే రెండు రాగాలను పోలి ఉంటుంది. అవి రాజస్థాన్ ప్రాంతం నుండి 'మాండ్', హిందీ హార్ట్‌ల్యాండ్ నుండి 'పిలు' అనునవి. ఇది తేలికపాటి రాగం

### 9. హిందుస్తానీ వాద్యాలు:

హిందుస్తానీ సంగీతంలో ఉపయోగించే వాద్యాలు, వాటిలో ప్రఖ్యాతిగాంచిన ప్రముఖులను గుర్తుకు తెచ్చుకుంటే, ముఖ్యంగా ఇందులో తత వాద్యాలు, సుషిర వాద్యాలు అని రెండు రకాలు. తతవాద్యాలంటే తంత్రీ వాద్యాలు. సుషిర వాద్యాలు అంటే గాలి ఊదే వాద్యాలు (సిరిమువ్వలు- పుట 48, సంగీత శాస్త్ర వాచకములు-పుట 63). కొన్ని కారణాల వల్ల హిందుస్తానీ సంగీతం ముసల్మానుల స్వాదీనమలో ఉండిపోయింది. వాళ్ళు ఆ సంగీత శాస్త్రాన్ని వేదాలవలె మస్తిష్కాలల్లో భద్రపరుచుకొన్నారు. అలాంటి హిందుస్తానీ సంగీత వాద్యాల గురించి, వాయించే వారిలో ముఖ్యమైన వారి గురించి చూస్తే, మొదట 'వయోలిన్' ఇందులో పండిత్ గజానన్ రావు జోషి, ప్రొఫెసర్ వి. జి. జోగ్ వి ముఖ్యులు. 'సితార్' అనగానే పండిత్ రవిశంకర్ గుర్తుకు వస్తారు. 'సరోద్'- ఉస్తాద్ అలీ అక్బర్ ఖాన్, 'సుర్ బహార్' – అన్నపూర్ణాదేవి, 'ఫ్లూట్' - పన్నాలాల్ ఘోష్, పండిత్ హరిప్రసాద్ చౌరస్యా, 'షహనాయి'- ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్, 'సంతూర్' - పండిత్ శివకుమార్ శర్మ, 'సారంగి' - రామ్ నారాయణ, 'గిటార్'- బ్రిజ్ భూషణ్ కాబ్రా' (మలయ మారుతాలు - పుట 161)

### 10. ముగింపు:

పర్వతాల నుండి వీచే సాయంకాలపు చల్లగాలులు, పిల్లగాలులు, ఆహ్లాదాన్ని, చల్లదనాన్ని కలిగిస్తాయి. అంత చక్కని మలయ మారుతం అనే పేరుతో సాయంకాలపు చల్ల గాలుల వలె సంగీత స్వరాల ఝరీ ఒయ్యారాలను ఒలికించి, పరిచయమేలేని

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_04.php

ఎందరో సంగీత విద్వాంసులను మన ముందు సాక్షాత్కరింపజేసి, రేడియో సంగీతాన్ని, టీవీలలోని రాగాలను, పత్రికలలో స్వరాల లహరులతో పాటు అత్యంత ప్రాచీన శాస్త్రాలైన వేదాలలోని సంప్రదాయాన్ని పుణికిపుచ్చుకున్న అతి పురాతనమైన హిందుస్థానీ సంగీతాన్ని, పారసీ సాహిత్యాన్ని, ఉర్దూ గజాలను, ఖయాల్ గాయనాన్ని, పేష్వాల కాలం నాటి పాటల లొసుగులను, ఎందరో వాద్య కళాకారులను పరిచయం చేస్తూ రచించిన మలయ మారుతాలు ప్రతి సంగీత కళాకారునికి, అంతేకాకుండా తెలుగు భాషను అభిమానిస్తున్న వారందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది.

## 11. ఉపయుక్త గ్రంథ సూచి:

1. సదాశివ సామల -మలయ మారుతాలు 2001-పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం,హైదరాబాద్
2. సదాశివ సామల- యాది 2005 –ప్రజాశక్తి బుక్ హౌస్, హైదరాబాద్
3. రాజవర్ధన్ సామల. సామల సదాశివ. 2017 –తెలుగు ప్రపంచ మహా సభలు, హైదరాబాద్
4. విజయ లక్ష్మి చల్లా -కర్ణాటక సంగీత చరిత్ర. 2011-కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్, హైదరాబాద్.
5. నాగేశ్వర శాస్త్రి ద్వాదశి- తెలుగు సాహిత్య చరిత్ర 1998-వాగ్దేవి ప్రెస్, హైదరాబాద్
6. సుజాతరెడ్డి, ముదిగంటి., గోపాలరెడ్డి, ముదిగంటి. సంస్కృత సాహిత్య చరిత్ర 2004. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం,హైదరాబాద్
7. దుర్గా ప్రసాద్ నప్పా- సిరిమువ్వలు.1986
8. సుబ్రహ్మణ్య శాస్త్రి వేంకట- సంగీత శాస్త్ర వాచకములు. 1955

***

**గమనిక: ఈ పత్రికలోని వ్యాసాలలో అభిప్రాయాలు రచయితల వ్యక్తిగతమైనవి.**

**వాటికి సంపాదకులు గానీ, పబ్లిషర్స్ గానీ ఎలాంటి బాధ్యత వహించరు.**

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_05.php

# "సామల సదాశివ యాదిలో"

## "కళారత్న" డాక్టర్. సామల సదాశివ గారి జయంతి ప్రత్యేకసంచిక

(ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) సిద్ధిపేట, సిద్ధిపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం.)

# 5. సామల సదాశివ జీవితం: సాహిత్యం



**జంగిటి వేణు**

పరిశోధక విద్యార్థి, తెలంగాణ విశ్వవిద్యాలయం.

తెలుగు ఉపన్యాసకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిద్ధిపేట (స్వయం ప్రతిపత్తి),

సిద్ధిపేట, తెలంగాణ.

సెల్: +91 9502585333. Email: venuhcu444@gmail.com

**వ్యాససంగ్రహం:**

కవిగా, రచయితగా, అనువాదకుడిగా, చిత్రాకారుడిగా, తెలంగాణ సాహిత్యానికి ఎనలేని సేవచేసిన గొప్పమహనుభావుడు సామల సదాశివ. ఈయన జీవితాన్ని, రచనలను వాటిలోని అంశాలను స్థూలంగా పరిచయం చేయడమే ముఖ్య ఉద్దేశ్యం. తన జీవితంలో పడిన కష్టాలు వాటిని అధిగమించిన సామల ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచిన వైనం ఈ తగిన ఉదాహరణలతో ఈ వ్యాసంలో చర్చించడమైనది. సంగీత, సాహిత్య సమ్మేళనంతో రాసిన స్వరలయలు వంటి రచనా విశేషాలతో పాటు, తన జీవితవిశేషాల్ని యాది చేసుకున్న "కళారత్న" శ్రీ సామల జీవనప్రస్థానాన్ని ఈ వ్యాసం ఆవిష్కరిస్తుంది.

**Keywords:** పరిచయం, జీవితం, సాహిత్యం, అనువాదం, చిత్రకారుడు.

### 1. ఉపోద్ఘాతం:

తెలుగు సాహితీ వనంలో ఆయనకు తోటమాలి తన రచనల పూలమాలతో తెలంగాణ తల్లిని అర్చించిన సారస్వతమూర్తి సామల సదాశివ. చిన్నతనం నుండే సాహిత్యాన్ని ఔపోసన పట్టి ఉపాధ్యాయ వృత్తితో పాటు ప్రవృత్తిగా తెలుగు రచనలు చేస్తూ, తెలుగులో సాహిత్య రచనలు చేస్తూ ఇతర భాషల్లో వెలువడ్డ సాహిత్యాన్ని తెలుగు సాహితీ ప్రపంచానికి అందించడానికి అనువాదకుడిగా మారిన బహుభాషా వేత్త. ఈయన పేరు చెప్పగానే పాఠకులకు గుర్తుకు వచ్చే రచనలు యాది, స్వరలయలు, మలయమారుతాలు. సంగీత సాహిత్యాలని మేలవించి చెప్పిన "స్వరలయలు"తో పాటు సాహిత్యంతో తన జీవిత అనుభవాన్ని "యాది" చేసుకున్న విశేషాలను తెలియజెప్పడమే ఈ వ్యాస ఉద్దేశం.

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_05.php

## 2. విమర్శకుల దృష్టిలో సామల:

వదులు పైజమా, షైతాబు, జూతాలు తొడుక్కుని, మెడలో రుద్రాక్షలు ధరించే ఆయన గురించి విన్నప్పుడల్లా అభినవమొల్లగా ప్రసిద్ధి పొందిన శ్రీమతి చక్రవర్తుల లక్ష్మీనర్సమ్మ రాసిన ప్రశంసా పద్యం -

**"కమ్మని ఉర్దు భాషయను కాచిన తీయని పాలలోన నం**
**తమ్ముగ దాగియున్న పరతత్త్వ మహత్తర నూత్న ప్రేమ త**
**త్త్వమ్మును దీసి తెల్గు కవితానవనీతము జేసి ఆంధ్రలో**
**కమ్మున బంచిపెట్టిన యఖండ యశో విభావ సదాశివా!"** గుర్తొస్తుంది.

బహుభాషాకోవిదుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, అక్షర తపస్వి, భారతీయ సంగీత, సాహిత్యాలను అవపోసనపట్టి పుంభావ సరస్వతిగా యాది కి వచ్చే కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారగ్రహీత డాక్టర్ సామల సదాశివ.

## 3. జననం – బాల్యం:

తెలుగుభాషాసాహిత్యానికి ఇతర భాషలకు వారధిగా నిలిచిన సామల తెలంగాణలోని నేటి కొమురం భీం ఆసిఫాబాద్ (పూర్వపు అదిలాబాద్) జిల్లాలో దహెగాం మండలంలోని తెనుగు పల్లెలో 1928 ఆగస్టు 9న జన్మించారు. (జన్మపత్రిక ప్రకారం మే 11 న జననం) (సదాశివ సామల – రాజవర్ధన్ సామల తెలుగు అకాడమి-2017, హైదరాబాద్ పుట- 01) సామల సదాశివ వారి కుటుంబీకులు విద్యావంతులే కాబట్టి ఆయన చిన్నతనంలోనే మహాభారతం, బసవపురాణం, కళాపూర్ణోదయం, చదివే ప్రయత్నం చేశారని వారాల ఆనంద్ తీసిన తెలంగాణ "సాహితీమూర్తులు" అనే డాక్యుమెంటరీ చిత్రంలో తానే చెపుకున్నారు. ఆదిలాబాద్ జిల్లా వారు మా మాస్టారు అని పిలుచుకునే సామల ఉర్దూ మీడియంలోనే చదువుతూనే తెలుగు, సంస్కృతం, హిందీ, ఆంగ్లం, ఫారసీ, మరాఠీ (ఆయన భార్య శ్రీమతి సులోచన మహారాష్ట్రకు చెందిన స్త్రీ కావడం వల్ల సామలకు మరాఠా సాంప్రదాయాలు, సాహిత్యం అలవడింది.) భాషల్లోకూడా ప్రావీణ్యం సంపాదించి తెలుగు కవుల్ని ఇతర భాషా సాహిత్యాలకు, ఇతర భాషా కవులను తెలుగు సాహిత్యానికి పరిచయం చేసిన బహుభాషావేత్త సామల.

## 4. ఉద్యోగం – వివిధ హోదాలు:

సామల తండ్రి నాగయ్య అనివార్య కారణాల వల్ల ఉద్యోగానికి రాజీనామా చేయాల్సి రావడంతో తన 19వ యేటనే ఉపాధ్యాయ ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించి ఉన్నత విద్యనభ్యసించి (M.A,B.ED లు పూర్తి చేసి) భద్రాచలం ప్రభుత్వ జూనియర్

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_05.php

కళాశాల ప్రిన్సిపాల్ గా పదవీవిరమణ చేశారు. తన 21 సంవత్సరాల వయసులో ప్రభాతము అనే పద్యకావ్యాన్ని రాసి సాహిత్య లోకంలోకి ప్రవేశించారు సామల.

### 5. కవి, రచయితగా సామలసదాశివ:

సదాశివ తాను రాసిన పద్యాల్లో దోషాలు తెలుసుకోవడానికి ఆంధ్రబిల్హణ బిరుదాంకితులు శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి దగ్గరికి వెళ్లడం, ఆయన సామల శైలిని& ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తూ సదాశివ పుస్తకాలకు ముందుమాటలు రాస్తూ వచ్చారు. అప్పటినుండే సదాశివ లక్ష్మణ శాస్త్రిని గురుతుల్యులుగా భావిస్తూ వచ్చారు. సామల 1950లో సరిగ్గా వంద పద్యాలతో సాంబశివ శతకాన్ని రాశారు. ఈ శతకంలోని కవిత్వము భక్తితో కూడుకొని ధారాళంగా కనిపిస్తుంది. "భాష, శబ్ద సౌష్ఠవము, ఛందోవ్యాకరణాంశాలకు లోటు లేదని" లక్ష్మణశాస్త్రి కితాబిచ్చారు. "సదాశివ హృదయావేదనే ఈ సాంబ శివ శతకము, దీని నిండా ఆత్మార్పణ పూర్వకమైన భావోద్వేగం, నిష్కపట నివేదన, నిర్మాల్య ముద్ర, చిత్తశుద్ధి కనిపిస్తాయి. అందుకే ఈ శతకం పాఠకుడికి హృదయాన్ని ఆకట్టుకుంటూ, సదాశివ వ్యక్తిత్వ ముద్రతో స్పష్టంగా కనిపిస్తుంది" అని ఆచార్య బన్న ఐలయ్య అన్నారు. (జయంతి సాహిత్య త్రైమాసిక పత్రిక ఏప్రిల్ సెప్టెంబర్ 2012, పుట 203).

### 6. కులవ్యవస్థ నిరసన:

1949లో "ప్రభాతము" అనే లఘుకావ్య సంపుటిలో ఉన్న "ధర్మవ్యాధుడు" అనే కావ్యంలో 94 తేటగీతిలలో కులవ్యవస్థ గురించి ప్రస్తావిస్తూ కులం అనేది ఆధిక్యతా, న్యూనతా కాదని, మనుషులందరూ సమానమేనని అర్థాన్ని బోధించినట్టు అవగతమవుతుంది.

### 7. ఇతర రచనలు – వివిధ సాహిత్యప్రక్రియలు:

"నిరీక్షణము" ఉర్దూలో "ముస్ ద్దస్" (షట్పాదగీతి)లో వెలువడిన రచన. గీత అనే అమ్మాయి విజయుడు అనే సైనికుడిని ప్రేమించి, పెళ్ళిచేసుకోవడం,తర్వాత విజయుడు యుద్ధరంగానికి వెళ్లడం, తన భర్త కోసం గీత ఎదురు చూపులే ఈ నిరీక్షణము. గీత ఆలోచనలను అద్భుతంగా చిత్రించారు మన సామల. 41 పద్యాలతో అంబాపాలి రచన చేస్తూ అంబాపాలి (ఆమ్రపాలి) అనే సర్వాంగ సుందరి, తెలివిగల వేశ్య. బుద్ధుని ప్రత్యక్ష బోధనల ప్రభావం వల్ల వేశ్యా వృత్తిని వదిలి సన్యాసిగా మారే వృతాంతమే అంబాపాలి. దీనిలోని పద్యాలు నేటి పద్యకవులకు ఏ మాత్రం తీసిపోవంటే అతిశయక్తికాదు. ఇంకా సర్వస్వ దానము, పశ్చాత్తాపము,

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_05.php

విశ్వామిత్రము, నారద గర్వభంగం, మీరాబాయి, మంచిమాటలు, మిర్జా గాలిబ్ వృతాంతం మొదలగు రచనల్లో సామల శైలి అద్భుతంగా కన్పిస్తుంది.తన మిత్రుడు వి. హనుమంతరావుతో కలిసి "వృషభగిరి నివాస వెంకటేశా" అనే మకుటంతో 102 పద్యాలు గల ఆర్తి శతకాన్ని రాశాడు. ఇవే కాక రేవతీ నవల, రాముడు (ఫిలాసఫీ ఆఫ్ రామ), సాఖీనామ (సూఫీ భావాలను తెలిపే పద్యాలు) మొదలగు అముద్రితరచనలు సామల చేసినట్టు తెలుస్తుంది. సదాశివ వ్యాసాలు భారతి, ఆంధ్రప్రభ, ఆంధ్రభూమి, వార్త, గీటురాయి, సియాసత్ (ఉర్దూ పత్రిక లో 300 వ్యాసాలు) అనే పత్రికలలో ప్రచురింపబడ్డాయి. సురవరం ప్రతాపరెడ్డి సూచనతో పద్య కవిత్వాన్ని వదిలి అనువాద రంగంలో అరంగేట్రం చేశారు సామల.

### 8. అనువాదకుడిగా సామల:

సాహిత్య సృజన చేసి ఇతర భాషా సాహిత్యాల ను తెలుగుకు పరిచయం చేయడం కోసం అనువాదకుడిగా మారాడు సామల. హిందీ భాష నుండి తెలుగులోకి 1963లో డాక్టర్ ఎహాతెషామ్ హుసేన్ రాసిన "ఉర్దూ సాహిత్య కా ఇతిహాస్", హజ్రత్ అమ్జద్ హైదరాబాద్ రూబాయిలను తెలుగులోకి అనువాదం చేయగా, ఈ రుబాయిలకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఉత్తమ అనువాద రచనగా సత్కరించింది. 1967లో పారసీలో జలాలుద్దీన్ రూమీ రాసిన "మస్నవి"ని మౌలానా రూమి ముస్నలిగా ఆంధ్రీకరించారు. మరాఠీ కవి కేశవ సూక్తి జీవితాన్ని తెలుగులోకి అనువదించారు. భాష ఏదైనా తన రచనలను ముచ్చట రూపంలో పాఠకుడికి అందించడమే సామల సదాశివ ప్రత్యేక శైలి గా చెప్పవచ్చు. సామల సదాశివ రాసిన అనువదించిన రచనలు చాలానే ఉన్నా అందరి హృదయాల్లోకి చొచ్చుకొనిపోయినవి యాది,స్వర లయలు,మలయమారుతాలు అనే రచనలు. ఇవి సదాశివ ని తెలుగు సాహిత్యంలో ఉన్నత స్థితికి చేర్చాయనడంలో అతిశయోక్తి లేదు. సామల సదాశివ 1974 నుండి 1994 వరకు కేవలం ఉర్దూ రచనలు మాత్రమే చేశారు. (పత్రికాధిపతుల ప్రవర్తన మానసికంగా సహించుకోలేక పోయాను అని యాదిలో రాసుకున్నారు) అనంతరం తెలుగు సాహితీ పాఠక ప్రపంచానికి కనుమరుగయ్యారు సామల.

ఆనాడు ఆంధ్రప్రభ వారపత్రికలో సంపాదకుడిగా ఉన్న వాకాటి పాండురంగారావు సదాశివని వెతికి పట్టుకుని హిందుస్థానీ సంగీత ఘరానాలు, గాయకుల పాండిత్యపు వ్యాసాలు రాయించి మలయమారుతాలుగా ప్రచురించారు. వీటి ద్వారా సామల పేరు మళ్లీ తెలుగు సాహితీ లోకంలో మార్మ్రోగింది. సంగీత సాహిత్య విషయాల్ని చాలా సరళంగా చెప్పడం ఈయన ప్రత్యేకత. మాయమై పోతున్నడమ్మా మనిషన్నవాడు అన్నట్లు.. మనిషి లోని ప్రేమ మానవత్వం అంతరిస్తున్న సమయంలో మనిషిలో మానవత్వాన్ని, మనసులో లాలిత్యాన్ని నింపి సంగీతసాహిత్యాల తత్వాన్ని మలయమారుతాలలో నింపిన గొప్పకవి సామల. అనేక పత్రికలకు వ్యాసాల్ని పంపించడం,అవి జనాదరణ పొందడం ఆయన పాండిత్యానికి నిదర్శనం.

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_05.php

సామల ఉర్దూ వ్యాసాలను ఆదరించిన పాఠకులకోసం కె.రామచంద్రమూర్తి (ఆనాటి వార్త పత్రిక సంపాదకులు) సామలని ఆయన జ్ఞాపకాలను రాయమని అభ్యర్థించడం, వెనువెంటనే సామల రాయడం, వాటికి తెలిదేవర భానుమూర్తి "యాది" అనే శీర్షిక నిర్ణయించడం, 2005లో గ్రంథస్తం కావడంతో యాది అంటేనే సామల గుర్తొచ్చే విధంగా ఈ వ్యాసాలు తెలుగు సాహిత్యంతో పాటు పాఠక లోకంలో అద్భుతం సృష్టించాయి. సాహితీ ప్రపంచానికి తెలియని చాలా విషయాల్ని యాది వ్యాస సంకలనం ద్వారా పాఠకులకు అందించిన మహనీయుడు సామల.

సదాశివ ఏడవ తరగతిలో ఉన్నప్పుడే జల్ జంగల్ జమీన్ నినాదం తో పోరాడిన విప్లవ వీరుడు కొమురం భీం చనిపోవడం తన స్కూల్ ప్రక్కనే ఉన్న ఆస్పత్రిలో మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఉంచారని తెలిసి వెళ్లి ఆ సంఘటనను కళ్ళారా చూసిన వ్యక్తి సామల. ఆ సంఘటన జీవితాంతం మరవలేదు. 1980లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠ్య పుస్తక ప్రచురణ సంస్థ నుండి ఏడవ తరగతి తెలుగు వాచకం రాసే అవకాశం సదాశివకు రావడంతో కొమురం భీం పాఠాన్ని పొందుపరిచి ఆయన పోరాట ప్రతిమను తెలంగాణలో మరుగునపడిన వీరున్ని ప్రపంచానికి పరిచయం చేశానని యాదిలో చెప్పుకున్నాడు.

ఎం.ఎస్ 55 గుడ్డతో కుట్టిన వదులు పైజమాలు, ఫైతాబులు, జూతాలు తొడుక్కునే వాడు, మెడలో రుద్రాక్షలు ధరించేవాన్నని యాది లో చెప్పుకున్నాడు సామల. అలాగే తన జీవితంలో జరిగిన జ్ఞాపకాల్ని, గురు శిష్యుల ప్రేమలు, సంఘ సేవకులతో ఉన్న సంబంధం, స్నేహ బంధాలు, పరభాషా మిత్రుల జ్ఞాపకాలు, తన జీవితంలో జరిగిన ప్రధాన ఘటనలు, తెలంగాణ భాష యాస, ఆయన చూసిన మనుషులు ఎలా ఉండేవారో తెలుపుతూ, అన్ని సందర్భాలకు ఆయన ఉదహరించిన తీరు ప్రతి పాఠకుడికి కన్నీరు తెప్పిస్తుంది. అన్ని రచనల కన్నా యాది ప్రత్యేకం. దీనికి ఆయన కేంద్రసాహిత్యఅకాడమీ పురస్కారం అందుకున్నారు. ఆయన రాసిన ఏ రచన ఎవరికి అంకితం ఇవ్వకుండా యాదిని తన పెద్ద మనవడు చిరంజీవి సామల నాగకార్తీక్ కు ప్రేమతో అంకితం ఇచ్చాడు. దాదాపు సంవత్సరం పాటు రాసిన వ్యాసాలన్నీ సంగీతశిఖరాలు అనే పేరుతో ముద్రించి తన మనుమడు (సదాశివ రెండవ కుమారుడు రాజవర్ధన్ పుత్రుడు) నాగ కౌశిక్ కి అంకితమిచ్చాడు. (సదాశివ సామల, రాజవర్ధన్ సామల తెలుగు అకాడమి-2017, హైదరాబాద్ పుట. 42). 2007 సంవత్సరంలో సదాశివ కి గుండెపోటు రావడం నాగపూర్లోని పాటిల్ ఆసుపత్రిలో చేర్పించడం, డాక్టర్ మనోజ్ పాటిల్ సామలను మృత్యుంజయుడు గా తిరిగి పంపించడంతో పాటు, ఆరోగ్యంపై భరోసా ఇచ్చారు. ఆ సమయంలోనే సదాశివ స్వరలయలు రాయడం జరిగింది. ఈ గ్రంథాన్ని డాక్టర్ల బృందానికి అంకితం ఇవ్వడంతో సేవా నిరతి చిత్తశుద్ధి కలిగిన వ్యక్తులకు అంకితం ఇచ్చానని సామల మురిసిపోవడం, దానికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించడంతో, సామల జీవితంలో మధురానుభూతుల్ని సంపాదించుకున్నాడని చెప్పవచ్చు.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_05.php

ఈయన కథానిక రచయితగా, లేఖకునిగా, నవలా (అపశృతి, రేవతి) రచయితగా, పాఠ్య పుస్తక (1972 లో ఐదవ తరగతి తెలుగు 1982 లో ఏడవ తరగతి తెలుగు) రచయితగా, సంగీత విద్వాంసుడిగా, చిత్రకారుడిగా (దివంగత ప్రముఖ చిత్రకారుడు కాపు రాజయ్య సదాశివ దగ్గర 1949లో నూనె రంగులు ఏ విధంగా వేయాలో నేర్చుకొని శిష్యుడయ్యాడు), సదాశివ 1968 నుండి 1983 వరకు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఉర్దూ అడ్వైజరీ బోర్డు సభ్యుడిగా, 1991 నుండి 1994 వరకు కాకతీయ విశ్వవిద్యాలయం సెనేట్ మెంబర్ గా పనిచేశాడు. "సామల సదాశివ తెలుగు సాహిత్యానికి చేసిన కృషికిగాను 1998లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, 2002లో కాకతీయ విశ్వవిద్యాలయలు డాక్టరేట్లు ప్రదానం చేశాయి. సాహితీ రంగంలో సామల సదాశివ పొందిన పురస్కారాలు అనేకం. సామల సదాశివ గురించి చాలా పరిశోధనలు జరిగాయి, జరుగుతూనే ఉన్నాయి. ఉర్దూ భాషలో విశేషమైన కృషి చేసి, ముస్లిం సాహితీ మూర్తులతో అనుబంధం పెంచుకున్నందుకేనేమో పవిత్ర రంజాన్ మాసంలో స్వర్గస్తులైనారు" అని సదాశివ ద్వితీయ పుత్రుడు రాజవర్ధన్ అన్నారు.

## ౯. ముగింపు:

ఈ విధంగా కవిగా, రచయితగా, అనువాదకుడిగా ఆనాటి నుండి నేటి వరకు మహా పండితుల విమర్శకుల ప్రశంసలు అందుకుంటూ, చిత్రకారుడిగా పేరుగాంచిన సామల జీవితం సాహిత్యం సదా ఆదర్శప్రాయం. తెలంగాణ మాగాణంలో సాహితీ శిఖరంగా పేరుగాంచిన కళారత్న సామల సదాశివ పై ఇంకా సమగ్రమైన పరిశోధనలు జరగవలసిన ఆవశ్యకత ఎంతగానో ఉంది.

## 10. ఉపయుక్తగ్రంథసూచి:

1. రామచంద్రమూర్తి. కె., వార్త పత్రికవ్యాసాలసంపుటి, హైదరాబాద్: 2005
2. సదాశివ, సామల. నిరీక్షణము: హైదరాబాద్: 1952.
3. సదాశివ, సామల. యాది హైదరాబాద్. విశాలాంధ్ర పబ్లికేషన్స్. హైదరాబాద్: 2005
4. సదాశివ, సామల. రాజవర్ధన్ సామల తెలుగు అకాడమి. హైదరాబాద్: 2017.
5. సదాశివ సామల వికీపిడియా. https://te.wikipedia.org/wiki/సామల_సదాశివ
6. జయంతి సాహిత్య త్రైమాసిక పత్రిక, ఏప్రిల్-సెప్టెంబర్. 2012.

***

**గమనిక: ఈ పత్రికలోని వ్యాసాలలో అభిప్రాయాలు రచయితల వ్యక్తిగతమైనవి.**

**వాటికి సంపాదకులు గానీ, పబ్లిషర్స్ గానీ ఎలాంటి బాధ్యత వహించరు.**

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_06.php

# "సామల సదాశివ యాదిలో"

## "కళారత్న" డాక్టర్. సామల సదాశివ గారి జయంతి ప్రత్యేకసంచిక

(ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) సిద్ధిపేట, సిద్ధిపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం.)

# 6. సామల సదాశివ సాహిత్యంపై ప్రభావాన్ని చూపిన ప్రతిభామూర్తులు



**పిన్నోజి నరేష్**
తెలుగు అధ్యాపకులు,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిద్ధిపేట (స్వయం ప్రతిపత్తి),
సిద్ధిపేట, తెలంగాణ.
సెల్: +91 8074137379. Email: pinnojinaresh@gmail.com

**వ్యాససంగ్రహం:**

కవిగా, రచయితగా, అనువాదకుడిగా, చిత్రలేఖకుడిగా, హిందుస్తానీ సంగీత విద్వంసునిగా బహుముఖీన ప్రజ్ఞను ప్రదర్శించిన సామల సదాశివ పైన బాల్యము నుండి ఆయా రంగాలలో రాణించడానికి ప్రేరణగా నిలిచిన ప్రతిభామూర్తులను గురించి తెలుపుతూ, సామల సదాశివ బహుముఖీన ప్రజ్ఞను ఈ వ్యాసంలో పొందుపరచడం జరిగింది. ఇందులో భాగంగా సురవరం ప్రతాపరెడ్డి, దీన్ దయాల్ నాయుడు, అబ్దుల్ రహమాన్, ఫణి కుమార్, వాకాటి పాండురంగారావు మొదలైన ప్రముఖులు భిన్నమైనటువంటి రంగాలలో సామల పైన ప్రభావం చూపిన విధానాన్ని వివరించడం జరిగింది.

Keywords: సామల, ప్రతిభామూర్తులు, ప్రభావం, కుటుంబనేపథ్యం, రచనలు, సంగీత విద్య.

### 1. ఉపోద్ఘాతం:

సంస్కృతము, తెలుగు, ఇంగ్లీషు, పార్శి, ఉర్దూ, మరాఠీ భాషలలో ప్రావీణ్యం కలిగిన బహుభాషావేత్తగా, తెలుగు, ఉర్దూ భాషలలో రచయితగా, హిందుస్తానీ సంగీత విద్వాంసునిగా బహుముఖప్రజ్ఞతో వెలుగొందినవారు సామల సదాశివ (1928-2012). ఇంతటి విలక్షణమైన ప్రజ్ఞ,పాటవాలతో సామల సదాశివగా రూపొందడానికి ఆయన పైన ప్రభావాన్ని చూపిన వ్యక్తులను గూర్చి పరిచయం చేయడం నా వ్యాసం యొక్క ఉద్దేశ్యం.

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_06.php

**2. కుటుంబం –సాహిత్యం:**

సాధారణంగా మానవుని పైన అనువంశికత, పరిసరాలు అనే అంశాలు ప్రభావాన్ని చూపిస్తాయి. చాలామంది మనోవైజ్ఞాన శాస్త్రవేత్తలు మానవుని పైన పరిసరాల ప్రభావమే ఎక్కువగా ఉంటుందని అంటారు. అందుకు తగినట్లుగానే సదాశివ జీవితం కూడా కనిపిస్తుంది. వీరి తండ్రి, తాతలు, మేనమామలు విద్యావంతులు అవ్వడం చేత తమ ఇంట్లో భారతం, బసవ పురాణము, కళాపూర్ణోదయము వంటి సాహిత్య గ్రంథాలు ఉండేవని, వారాల ఆనంద్ తన డాక్యుమెంటరీ చిత్రంలో ప్రస్తావించారు. అలాంటి గ్రంథాలను చిన్ననాడే చదివే ప్రయత్నం చేసేవాడు సామల సదాశివ1. ఈ అంశాన్ని పరిశీలిస్తే బాల్యంలో సామల సదాశివ మీద వారి కుటుంబ ప్రభావం ఎక్కువగా ఉందని అర్థమవుతుంది.

ఇంట్లో ఉన్న వాళ్ళందరూ విద్యావంతులవ్వడం, చుట్టూ సాహిత్య గ్రంథాలు కనిపించడం వల్ల సామల సదాశివకు బాల్యం నుండే విద్య పట్ల ఆసక్తి, సాహిత్యం పట్ల అభిరుచి వృద్ధి చెంది ఉండవచ్చు. కాలం గడుస్తున్నా! సామల సదాశివ బసవ పురాణం,మనుచరిత్ర,వసుచరిత్ర, కళాపూర్ణోదయం వంటి కావ్యాలల్లోని పద్యాలను చదివి అందులో ఉన్న పద్యాల మాదిరిగా రాయాలనుకునేవారు. అందులో భాగంగానే చిన్ననాటి నుంచి పద్య రచనలు చేస్తూ, తన ఇరవై ఒకటవ ఏటలోనే, 1949లో ప్రభాతము అనే లఘు కావ్య సంపుటిని ప్రచురించారు. ఇందులో ధర్మవ్యాధుడు, సర్వస్వధానము, పశ్చాత్తాపము, క్రైస్తవ నీతి, అంతిమ ప్రయాణము, కాల మహిమ, అంజద్ రుబాయీలను తెలుగులో 18 పద్యాలలో కూర్చాడు.

**3. రచనలు:**

1950వ సంవత్సరం శ్రీకర కరుణా ప్రపూర్ణ శ్రీ సాంబశివ అనే మకుటంతో సాంబశివ శతకాన్ని రచించాడు సామల. ఈ గ్రంథానికి ముందుమాట రాస్తూ కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి, ఈ శతకము నేనామూలాగ్రము, ప్రత్యక్షరము పరిశీలించి, పరిశోధించి చూసితిని. కవిత్వము ధారాళముగా, సరసముగా, భక్తి భరితముగా నడిచినది, ఇతని కవితలో భాషా శబ్ద సౌష్టవము ఛందో వ్యాకరణజ్ఞతకు లోటు లేదని2 అన్నారు. సరిగ్గా 100 పద్యాలు ఉన్న ఈ శతకంలో హృదయ వేదన, ఆత్మార్పణ పూర్వకమైన భావోద్వేగము కనిపిస్తాయి. ఈ శతకంలో సదాశివ వ్యక్తిత్వముద్ర స్పష్టంగా కనిపిస్తుంది3. అని డాక్టర్ బన్న ఐలయ్య అన్నారు. ఆ తరువాత నిరీక్షణము, మంచి మాటలు అనే పద్య సంకలనాలు ప్రచురించారు. అదేవిధంగా సాఖీనామా పేరుతో ఉర్దూ సాహిత్య పత్రికలను పరిచయం చేస్తూ రమ్యమైన పద్యాలు రాస్తూ భారతి, జ్యోతి, సుజాత మొదలైన పత్రికల్లో ప్రచురించారు. 1978లో తన మిత్రుడైన హనుమంతరావుతో కలిసి వృషభగిరి వాస వెంకటేశా అనే మకుటంతో ఒక శతకం రాశారు. ఇందులో 70 పద్యాలు

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_06.php

సామల సదాశివవే. ఈ గ్రంథం ఆర్తి అన్న పేరుతో ప్రచురితమైంది. ఇవి సామల సదాశివ పైన తెలుగు సాహిత్యం యొక్క ప్రభావం, కుటుంబ నేపథ్య ప్రభావం ఎంత ఉందో చెప్పడానికి ప్రభల సాక్ష్యంగా నిలుస్తుంది.

### 4. ఉర్దూ & పారసీ పండితుల ప్రభావం:

అయితే ఆనాటి తెలంగాణలో చదువులన్నీ ఉర్దూ మాధ్యమంలోనే సాగడం వల్ల వీరు ఉర్దూ మాధ్యమంలోనే చదివారు. ఇలా ఉర్దూలో విద్యాభ్యాసం చేయడం వల్ల వీరికి ఉర్దూ భాష పైన కూడా మక్కువ కలిగిందని తెలుస్తుంది. సామల సదాశివ విద్యాభ్యాసం చేస్తున్న కాలంలోనే తామ్సి పాఠశాలలో రియాజుల్ రెహమాన్ అనే పారసీ పండితుడు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న కాలంలో, సదాశివ ఆయన వద్ద పారసీని నేర్చుకున్నాడు. అయితే ఆయనకు సంతానం లేకపోవడం వల్ల సదాశివను పుత్రవాత్సల్యంతో ఆదరించి సొంత కొడుకు కంటే అధికంగా ప్రేమించాడు. ఇలా బాల్యంలో సదాశివ పారసీని కూడా నేర్చుకున్నట్టు తెలుస్తుంది.

తర్వాతి కాలంలో మౌల్వీ సాహెబ్ నేర్పించిన పారసీ ఆ తరువాతి కాలంలో మౌలానా రూమీ అనువాదాన్ని ప్రామాణికంగా చేసే అధికారాన్ని సామలకు కట్టబెట్టింది. ఈ సంఘటనలను గమనిస్తుంటే సామల సదాశివ విద్యా గ్రహణములో చాలా ముందుండేవాడని అర్థమవుతుంది. సాధారణంగా పాఠశాల స్థాయిలో, ఆ తర్వాతి స్థాయిలలో విద్యార్థులు భిన్నమైన భాషలను నేర్చుకుంటారు. కానీ అందులో ఏదో ఒకటి లేదా రెండు భాషలలోనే నిష్ణాతులుగా రూపొందుతారు. ఇక్కడ సదాశివ మాత్రం అందుకు భిన్నంగా కనిపిస్తున్నాడు. ఈయన పారసీ భాషలో కూడా రాణించి పారసీ సాహిత్యాన్ని అధ్యయనం చేసి, మౌలానా రూమీ సాహిత్యాన్ని తెలుగులో అనువాదం చేశాడంటే వీరికి భాష పట్ల ఉన్న మమకారం, భాషను నేర్చుకోవాలని పట్టుదల, పరభాషా సాహిత్యాన్ని కూడా సహృదయత దృష్టితో అర్థం చేసుకుని, తన మాతృభాష అయిన తెలుగులోకి అనువాదం చేయడం సామల సదాశివ యొక్క సహృదయతకు నిదర్శనం.

ఈ విధంగా సామల సదాశివ పారసీ, ఉర్దూ సాహిత్యానులను తెలుగు వారికి పరిచయం చేయవలసిందిగా దిశా నిర్దేశనం చేసింది సురవరం ప్రతాపరెడ్డి4 తెలియజేశాడు. దీనిని బట్టి సదాశివ పైన సురవరం ప్రతాపరెడ్డి ప్రభావము కూడా ఉన్నదని తెలుస్తుంది.

సదాశివ సంగీత శాస్త్ర పరిజ్ఞానాన్ని ఫణి కుమార్ వద్ద గ్రహించారు. అందులో భాగంగానే హిందుస్తానీ సంగీతంలోని మాధుర్యాల గురించి వారిరువురి మధ్య గంటల కొలది చర్చలు జరుగుతూ ఉండేవి. ఆ క్రమంలోనే సదాశివ హిందూస్థానీ సంగీతాన్ని ప్రామాణికంగా తెలుగు వారికి పరిచయం చేయాలనే దృక్పథంతో హిందుస్తానీ సంగీత ముచ్చట్ల పైన వ్యాసాలు రాయాలనుకున్నారు. ఆ తరువాత ఆదిలాబాద్ ఆకాశవాణి కేంద్రంలో పనిచేసే కేబి గోపాలం, ఆంధ్రప్రభ సంపాదకులు వాకాటి పాండురంగారావుల

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_06.php

ప్రోత్సాహంతో, హిందుస్థానీ సంగీత విద్వాంసుల పరిచయాలను వ్యాసరూపంలో రాస్తూ ఆంధ్రప్రభ వార పత్రికలో మలయ మారుతాలు అనే ధారావాహికగా ప్రచురించారు. ఈ ధారావాహిక బహుళ జనాదరణ పొందింది. దీనిని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారు 2001లో ప్రచురించారు. దీనిని బట్టి సదాశివకు హిందుస్థానీ సంగీతము పైన మక్కువను చిన్నతనము నుండి ఉన్న దానిని జాగృతం చేసింది ఫణి కుమార్ అని, వాటిని బయటపెట్టేలా చేసింది కేబీ గోపాలము, పాండురంగారావు అని తెలుస్తుంది.

### 5. గురువుల వద్ద చిత్రలేఖనం మెలకువలు:

సదాశివ చిన్ననాటి నుండే చిత్రాలు వేయడం ప్రారంభించాడు. తనలో ఉన్న చిత్రకళాభిరుచికి ఆజ్యం పోసింది. తాంసి గ్రామంలోని హవేలీ పైనున్న నకాసి చిత్రాలను చూసి తాను కూడా ఆ విధంగా చిత్రాలు రూపొందించి ఆ కళలో ఎదగాలని భావించాడు. 1947-48 సంవత్సరాలలో ఖైరతాబాద్ కళాశాలలోని టీచర్స్ ట్రైనింగ్ చేస్తున్న కాలంలో సరోజినీ నాయుడు గారి మేనల్లుడు దీన్ దయాల్ నాయుడు క్రాఫ్ట్ టీచర్ గా ఉండేవాడు. వీరిది చిత్రకళలో అందవేసిన చేయి. అనతి కాలంలోనే దీన్ దయాల్ నాయుడి వద్ద సదాశివ ప్రియ శిష్యునిగా ఎదిగి చిత్రకళలో రాటుదేలాడు. వీరి చిత్రాలు అబ్దుల్ రహమాన్ చుగతాయి చిత్రాల వలె ఉంటాయి. ఇది ఒక పురాతనమైన ప్రక్రియ. ఇందులో చిత్రాలు వేయడానికి చాలా సమయం పడుతుంది. దీనినే వాష్ పెయింటింగ్ అని పిలుస్తారు. సదాశివ అలాంటి అరుదైన చిత్రకళలో ప్రావీణ్యాన్ని సాధించారు. ఇలా వీరి జీవనంలో చిత్రకళ అనే పార్శ్వాన్ని దృఢతరం చేసింది దీన్ దయాల్ నాయుడు అని తెలుస్తుంది. ఇక ప్రఖ్యాత చిత్రకారుడు కాపు రాజయ్య వీరి వద్దనే చిత్రకళలో మెలకువలు నేర్చుకోవడం గమనించదగ్గ విషయం.అట్లే వీరు అనువాద రచయితగా కూడా రాణించారు.

దాశివ కేశవసుత్ అని మరాఠీ కవి జీవితాన్ని తెలుగులోకి అనువదించగా ఆ గ్రంథాన్ని కేంద్ర సాహిత్య అకాడమీ న్యూఢిల్లీ వారు ప్రచురించారు. ఒక భాషలోని గ్రంథాన్ని మరొక భాషలోకి అనువాదం చేయాలంటే, ఆ రెండు భాషలలో సమానమైన పాండిత్యం అనువాదకునికి ఉండి తీరాలి. సామల తాను అభ్యసించిన అన్ని భాషలలో కూడా ఉద్దండ పాండిత్యాన్ని గడించినట్లు వారి సాహిత్య కృషిని చూస్తే అర్థమవుతుంది.అట్లే వీరు నవలలు, కథలు, లేఖా సాహిత్యంలో కూడా తనదైన ముద్రను వేశారు.

### 6. ముగింపు:

ఇలా ఒక బహుముఖ ప్రజ్ఞాశాలిగా సామల రూపాంతరం చెందడానికి ఆయనకు సాహిత్యము మీద, చిత్రకళ మీద, సంగీతము మీద గల మమకారమే ప్రధానము. దానికి తోడు ఆయా రంగాలలో సామలను ఉద్దండునిగా నిలబెట్టడానికి ఎందరో

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_06.php

ప్రతిభామూర్తులు కృషి చేశారు. ఇలా సామల బహుముఖీన ప్రజ్ఞ స్వయంకృషితో, అట్టి ప్రతిభామూర్తుల సహాయ సహకారాలతో వెలుగులోకి వచ్చింది.

## 7. పాదసూచికలు:

1. యాది - పుట 2
2. యాది - పుట 17
3. జయంతి సాహిత్య త్రైమాసిక పత్రిక - ఏప్రిల్, సెప్టెంబర్ 2012 సంచిక - పుట 203
4. యాది - పుట 13

## 8. ఉపయుక్తగ్రంథసూచి:


1. జయంతి సాహిత్య త్రైమాసిక పత్రిక - ఏప్రిల్, సెప్టెంబర్ 2012 సంచిక
2. రాజవర్ధన్, సామల. డా. సామల సదాశివ 2017 –తెలుగు ప్రపంచ మహా సభలు, హైదరాబాద్.
3. సదాశివ, సామల -ఉర్దూ కవితా సామాగ్రి 1900 ఆంధ్ర సార్వత పరిషత్,హైదరాబాద్.
4. సదాశివ, సామల. పార్శీ కవుల ప్రాశస్తి 1975 ఆంధ్ర సారస్వత పరిషత్, హైదరాబాద్.
5. సదాశివ, సామల. సాంబశివ శతకం 1950, హైదరాబాద్.
6. సదాశివ, సామల. యాది 2005 విశాలాంధ్ర పబ్లికేషన్, హైదరాబాద్.


***

**గమనిక: ఈ పత్రికలోని వ్యాసాలలో అభిప్రాయాలు రచయితల వ్యక్తిగతమైనవి.**

**వాటికి సంపాదకులు గానీ, పబ్లిషర్స్ గానీ ఎలాంటి బాధ్యత వహించరు.**

AUCHITHYAM
ISSN: 2583-4797
International Research Journal for Telugu Language & Literary Studies UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_07.php

# "సామల సదాశివ యాదిలో"

## "కళారత్న" డాక్టర్. సామల సదాశివ గారి జయంతి ప్రత్యేకసంచిక

(ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) సిద్ధిపేట, సిద్ధిపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం.)

# 7. సదా యాదిలో సామల



**తిప్పర్తి మంజుల**
తెలుగు ఉపన్యాసకురాలు,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి), సిద్ధిపేట,
సిద్ధిపేట, తెలంగాణ.
సెల్: +91 9390112401. Email: tipparthimanjula@gmail.com

**వ్యాససంగ్రహం:**

వేగవంతమైన నేటి సమాజంలో మనిషి యంత్రాలకు అలవాటు పడి పుస్తక పఠనం మరిచి సాహిత్యాన్ని పక్కనపెట్టి శ్రమ చేయకుండా ఎక్కువ ఫలితాలను ఆశించే స్థితిలో ఉన్నాడు. కాబట్టి సామల సామాన్య జీవన శైలిని కొనసాగిస్తూనే విద్యార్థిని సమగ్ర అభివృద్ధికి కృషి చేసే విధంగా తాను ఉపాధ్యాయ వృత్తి దిశలో ప్రయాణిస్తూ మానవతా విలువలతో పాటు కొన్ని భాషల్లో సృజనాత్మక శైలిలో రచనలు చేసి తన రచన ప్రభావం, భక్తితత్వం,చిత్రాల ద్వారా వినూత్నంగా పాఠకుల హృదయాలను ముచ్చట్లతో నింపి వారిని తన జ్ఞాపకాల ను మరిచిపోలేని విధంగా సమస్త ప్రజానీకానికి ఉపయోగపడే విధంగా అనేక విషయాలను మన మదిలో నిలిపిన సామల సదా చిరస్మరణీయులు.

**Keywords:** రచనల ప్రాముఖ్యత, వ్యక్తిగతం, భక్తితత్పరత, భాషాప్రావీణ్యత

## 1. ఉపోద్ఘాతం:

సత్యం, ధర్మం, న్యాయం ధార్మిక జీవన సూత్రాలని ఆదర్శంగా నిలుపుకొని సంగీత సాహిత్య చిత్రకళ రంగాలను 'ఆర్తి'తో అధ్యయనం చేసి వాటి సౌరభాన్ని సమాజానికి ప్రసరింపజేసిన 'మలయమారుతం' డాక్టర్ సామల సదాశివ అనేక భాషలలో ఎన్నో రచనలు చేసిన సాహితీ శిఖరం. పండిత పామర లోకానికి చిరస్మరణీయులు. వేగవంతమైన నేటి సమాజము యాంత్రిక జీవనంలో

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_07.php

మసకబారుతున్న మానవీయ విలువలు పెంపొందించబడాలి. ఆయన ఆదర్శవంతమైన నైతిక జీవన విధానం ద్వారా అందరి మదిలో నిలుపుకోవడానికి తోడ్పడేదే సామల అక్షర సేద్యం అదే అక్షర సత్యం.

## 2. ప్రణాళిక - పరిశోధనా పద్ధతి:

ఎక్కడో మారుమూల ప్రాంతమైన గ్రామంలో ఉదయించిన కవి సాహితీ రవిగా వెలుగొంది న విధానాన్ని సాహితీ ప్రస్తానాన్ని తెలియజేయడమైనది. సామల బాల్యం వ్యక్తిగతం భక్తి తత్వం బహుభాషా ప్రావీణ్యం మరియు ఒకలా నైపుణ్యం అనే విభాగాలుగా అధ్యయనం చేసి వారి సాహితీ క్రమ వికాసాన్ని పొందుపరిచాను. అంతర్జాలంలోని వారి ఆడియో వీడియో ప్రసంగాలను విని, 'సామల సదాశివ మోనోగ్రామ్'లోని విషయాలను సేకరించడం అయినది.

## 3. ఆశించే ఫలితం:

నేటితరం విద్యార్థులకు పాఠక లోకానికి సామాన్యంగా కనిపించే అసమాన్య సారసోత మూర్తి డాక్టర్ సామల విద్యార్థుల యొక్క సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడే విధంగా వీరి విలక్షణమైన బోధన పద్ధతి ద్వారా విద్యార్థులు ఇష్టంగా నేర్చుకుంటారు ఈ విధంగా సంగీత సాహిత్య కళా రంగాలలో సదాశివునిగా వెలుగొందిన సామల బహుముఖ ప్రజ్ఞను అధ్యయనం చేసి నేటి తరం భావి జీవితాలను సమున్నతంగా తీర్చిదిద్దడానికి అందించాలని ఆశిస్తున్నాను. తెలంగాణలో మారుమూల గ్రామంలో సామల జన్మించినప్పటికీ చదువుతోపాటు సాహిత్యాన్ని స్వతహాగా అవలీలగా అలవర్చుకొని ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులను సక్రమ మార్గంలో నడిపించడానికి చేసిన కృషి నేటి సమాజానికి చాలా అవసరం. తన భాషా సాహిత్యాన్ని సదా ముచ్చట్ల రూపంలో విద్యార్థికి నీతులను బోధించేవారు. ఇది నేటి తరానికి ఆదర్శం కావాలి మరియు ఈయన రాసిన యాది గ్రంథం నిత్య విద్యార్థికి స్వగతం ఒకనిత్య కృషివలుని శ్రమ గీతం.

## 4. సదా యాదిలో సామల శీర్షిక ఉద్దేశ్యం:

సదా యాదిలో సామల జ్ఞాపకాలు ఆయన రచనలు నిజమైన మానవీయ విలువలను తెలుపుతూ కొత్తవారిని రచనలు చేసే దిశగా ఆలోచనలు కలిగించడానికి దోహదపడతాయి. సామల సదాశివ 1928 మే నెల 11వ తేదీన జన్మించినట్లు సర్వీసు పుస్తకంలో నమోదైన దానినే ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకున్నప్పటికీ ఆయన జన్మించిన తేదీ మాత్రం క్రీ.శ. 1928 ఆగస్టు 9వ తేదీన జన్మించినట్లు జన్మ పత్రిక ద్వారా తెలుస్తుంది. ఈయన జన్మదిన తేదీ లాగానే పుట్టిన ఊరు కూడా మారిపోయింది. ఆయన జన్మించిన

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_07.php

ఊరు ఆదిలాబాద్ జిల్లా. కానీ ప్రస్తుతం కొమరంభీం జిల్లాగా మారింది. సదాశివ కొమరంభీంజిల్లా 'దహేగాం' మండలం 'తెనుగు' పల్లెలో "శ్రీమతి చిన్నమ్మ-నాగయ్య" గార్లకు ఏకైక పుత్రుడుగా జన్మించాడు. ఇతనికి ఒక చెల్లె పుట్టి చనిపోయింది. ఇతని తల్లి. తండ్రి. తాత. మేనమామలు అందరూ విద్యావంతులు కావడం వలన సదాశివ చిన్ననాటి నుండే గ్రంథాలను చదివే అలవాటు చేసుకున్నారు. సదాశివకి నిరంతరం అధ్యయనం చేసే అలవాటు తన తల్లి వల్లనే వచ్చినట్లు తెలిపారు. తెలంగాణలోని మారుమూల గ్రామంలో సదాశివ జన్మించినప్పటికీ భాషా విద్వాంసుల మెప్పు పొంది తెలుగు, ఉర్దూ, పారసీ, హిందీ, సంస్కృతం, మరాఠీ భాషల సౌందర్యాన్ని ఆపోసన బట్టి, తాను అనుభవించిన ఆనందాన్ని తెలుగు పాఠకులకు అందించాలని సంకల్పంతో ఆయా భాషల సౌందర్య రసానుభూతిని ముచ్చట్ల రూపంలో విడమర్చి చెప్పారు. రియాజుల్ రెహ్మాన్ మౌల్విసాహెబ్.కు సంతానం లేకపోవడంతో అతడు సదాశివపై పుత్రవాత్సల్యంతో పారసీ భాషను నేర్పించాడు.

సాహెబ్ భార్య కూడా సొంత కొడుకులా ఆదరించిందని సదాశివ తెలిపారు. ఇలా అనేక భాషలు నేర్చుకుని అనేక రచనలు చేశాడు. సామల సదాశివ అంటేనే వివిధ భాష సంప్రదాయాల సంఘ స్థలం అని అంటారు. ఆసిఫాబాద్.లో సదాశివ ఏడవ తరగతి చదువుతున్నప్పుడు, జల్, జంగల్, జమీన్ కోసం పోరాడిన విప్లవ వీరులు కొమరంభీమ్ అతని అనుచరుల శవాలను పోస్టుమార్టం కోసం ఉంచిన సంఘటన కల్లారా చూసి చలించిపోయాడట. ఈ విషయం ఎలాగైనా అందరికీ తెలియాలని అనుకున్నాడు. అందుకే 1980లో ఏపీ ప్రభుత్వం పాఠ్యపుస్తక ప్రచురణ సంస్థ నుండి ఏడవ తరగతి తెలుగు వాచకాన్ని రాయమనే ఆదేశం వచ్చినప్పుడు ఆ వాచకంలో కొమరంభీమ్ పాఠ్యాంశాన్ని పొందుపరచి అతని వీరోచిత గాథను లోకానికి తెలియజేశాడు. ఈ విధంగా తెలంగాణలో మరుగునపడిన వీరున్నిమొదటిసారిగా సమాజ దృష్టికి తీసుకొచ్చిన ఖ్యాతి సదాశివ కి దక్కింది. ఈయన బహుభాషా కోవిదుడు.

## 5. రచనల ప్రాముఖ్యత:

తెలుగువారిని గురించి 'సీయాసిత్' అనే ఉర్దూ దినపత్రికలో చాలా వ్యాసాలు రాస్తుండేవాడు. 21 సంవత్సరాల వయసులో 'ప్రభాతము' అనే పద్య కావ్యాన్ని ప్రచురించుకున్నాడు మరియు తర్వాత కాలంలో సాంబశివ శతకం, నిరీక్షణము, మంచి మాటలు అనే పద్య సంకలనాలు అచ్చు వేయబడ్డాయి. తను రాసిన ఉర్దూ సాహిత్య రచనలను 'సాఖీనామ' పేరుతో తెలుగులో రమ్యమైన పదాలతో పద్యాలు రాస్తూ పాఠకుల కోసం భారతి, జ్యోతి, సుజాత పత్రికలలో ప్రచురించారు. ఇలా పద్య, గద్య రచనలను ఉర్దూ, ఫారసీ భాష సాహిత్యాలను పాఠకులకు విలక్షణ శైలిలో సదాశివ పరిచయం చేశారు. ఎంతటి కఠినమైన విషయాన్ని కూడా సులభంగా పాఠకులకు అర్థమయ్యేలా ముచ్చట్లు చెప్పినట్లుగా చెప్పగల ప్రత్యేక నేర్పు సదాశివ కి కలదు. అసంఖ్యాకమైన వ్యాసాలు వ్యక్తి చిత్రణలు పీఠికలను, లేఖలను చూసినట్లయితే వారి బహుముఖమైన పాండిత్యం బహిర్గతం అవుతుంది. ఇంతవరకు చర్చించిన విషయాలు

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_07.php

సదాశివ జీవించి ఉన్నప్పుడు జరిగినవి. ఇంకా ఆయన మరణించిన తర్వాత వారి గురించి వెలువడిన వ్యాసాలు ప్రచురిస్తే ఒక ఉద్గ్రంథమే అవుతుంది. సదాశివ స్మృతి వ్యాసాల పేరిట రాజమండ్రి విశ్వవిద్యాలయంకు చెందిన విద్యార్థి కిషోర్ 2014లో M.Phil. చేసి బం పథకాన్ని గెలుచుకున్నాడు.

## ౬. వ్యక్తిగతం:

సదాశివ ఉన్నత స్థితి నుండి విశ్లేషించి ఆ స్థితి తనలో లయింప చేసుకున్న మహాత్ములను గురించి పరిచయం చేయడం గమనిస్తే ఆయన రచనా శైలి 'కథన పద్ధతి' అని తెలుస్తుంది. సత్యం-ధర్మం-న్యాయం అనే మాటలను ఆదర్శంగా తీసుకొని ఆయన రచనలు కొనసాగించాడు. ఆయన రాయడం కోసం కలం పట్టలేదు, మాటల్లో చెప్పాలంటే ఆయన స్వరహతులు. ఆయన పరిచయం చేసేది, భౌతికంగా కనిపించే ఒక వ్యక్తిని కాదు. ఆ వ్యక్తిని ఆవహించుకున్న కళా శక్తిని కళ్ళ ముందు సాక్షాత్కరింపజేశాడు. సంగీత సాహిత్య విషయాలను సంభాషణ రూపంలో గానీ రాతపూర్వకంగా గాని వివరించేటప్పుడు చాలా సరళంగా సహజంగా చెప్పేవారు. కళకు సంబంధించిన ప్రతి చిన్న విషయాలను కచ్చితంగా బేరీజుచేయగల సామర్థ్యమున్న గొప్ప కళాభిజ్ఞుడు. మనుషుల్లో ప్రేమ నశించిపోతున్న తరుణంలో అసలు మనుషుల్లోని మానవత్వాన్ని, మనసులోని లలిత్వాన్ని, మనిషి తత్వాన్ని, సంగీత సాహిత్యం అనే రహస్య తత్వంతో నింపి రచనలు చేసే నిజమైన మనిషి సదాశివ.

సదాశివ తన వ్యక్తిగత సాహిత్య జీవనయానంలో నిమ్నోన్నతులను బహుసుందరంగా 'యాది' గ్రంథంలో వెలువరించారు. 'వినని వాళ్లకు – విన్నవాళ్లకు మేలగుగాక' (పుట 39) అనే మాట వీరి సౌజన్యానికి సంకేతం. సంగీత సాహిత్యాలలో అశేష గురుశిష్యుల ప్రేమానుబంధాలతో, సంఘసేవకులతో, మానవతామూర్తులతో పెనవేసుకున్నది వారిజీవితం. 'జ్ఞాన సంపన్నుడైనట్టి వాని వయస్సు చూడరాదు కులంబును చూడరాదు' అని సదాశివ చెప్పుటయే కాదు, గొప్ప కులం వాడినని గర్వపడటం నీచ జాతి వాడినని దిగులు పడటం రెండూ సరియైనవి కావని లౌకిక విలువలను గూర్చి తన లఘుకావ్యమైన 'ప్రభాతము'లో వివరించాడు.

మానవీయ విలువలను బుద్ధుడు సమాజంలో వ్యాపింప చేయడానికి కృషి చేసినట్లు, సదాశివ సర్వమానవ సమానత్వానికి సర్వస్వదానము చేశారు మరియు ఉపాధ్యాయుడిగా గుర్తింపబడాలనే కోరిక విద్యార్థుల కోసం చాలా సూక్తులను 'మంచి మాటలు'అనే పేరుతో ప్రచురించాడు. కందుకూరి వీరేశలింగం అన్నట్లు 'చిరిగిన చొక్కా అయినా తొడుక్కో లేదా ఒక మంచి పుస్తకం అయినా కొనుక్కో' అన్నట్లుగా సదాశివ కూడా విద్యార్థుల కోసం "దుస్తులు ఎట్లున్న నేమి ఎందులకు చింత పుస్తకములు సుమ్ము - నీ భూషణములు" అనే పదాలతో పాఠశాల గోడల పై రాయించారు.

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_07.php

**7. భక్తితత్పరత:**

సదాశివ 'మానవసేవయే మాధవ సేవ' అని నమ్మిన వ్యక్తిగా మరియు శక్తిగా అనడానికి రుజువులు కనిపించాయి. ఎందుకంటే మధురాంతకం రాజారాం ఎన్నిసార్లు పిలిచినా తిరుపతికి వెళ్లలేదంట కానీ భక్తి భావంతో 'ఆర్తి' అనే పేరుతో 'వృషభగిరి నివాస వెంకటేశ' అనే ఒక శతకాన్ని రాశాడు మరియు శ్రీ వేంకటేశ్వరున్ని 'అతసీకుసుమోపమనీలగాత్ర' అని సంబోధించాడట9 (పూట31). సంస్కృతంలో 'అతసీ కుసుమము' అంటే "అవిసె పువ్వు" అని అర్థం. ఈ పూలు శ్రీ వేంకటేశ్వరునికి అత్యంత ప్రీతికరమైనవిగా భావిస్తారు. ఈ విధంగా తన భక్తి భావాన్ని గుడిలోకి వెళ్లకుండా భక్తితత్వాన్ని మాటలు రూపంలో, రచనా రూపంలో వెల్లడి చేశారు. తన రెండవ కుమారుడైనా రాజవర్ధన్ ను రాజారాం కథలపై M.Phil. చేయమని తిరుపతికి పంపించాడట. సదాశివ తన జ్ఞాపకాలను సమాచారంలా కాకుండా ప్రతి అనుభవం నుండి ప్రతి సన్నివేశం నుండి నేర్చుకున్న విషయాలను పాఠకుల హృదయాలను కదిలించే విధంగా తన ముచ్చట్లతో ఆసక్తిగా తెలియపరచే వారు. భాషాభివృద్ధికి సంగీత సాహిత్య అభివృద్ధికి కంకణం కట్టుకొని కృషి చేసిన వారు ముగ్గురే ముగ్గురు. వారు సురవరం ప్రతాపరెడ్డి, కాళోజీ, సదాశివ అని వెల్చాల కొండలరావు అన్నారు. వీరు ముగ్గురే తెలంగాణలో భాషా సాహిత్యరంగాలకు పితామహుడు లాంటివారు. ఎందుకంటే భాషను సాహిత్యాన్ని సంగీతాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లి చాలామందికి వాటి అభిరుచిని పరిచయం చేశారు.

భక్తి పూర్వకంగా సదాశివ తెలుగులోనేగాక ఫారసి, ఉర్దూ సాహిత్యాలలో రుబాయలరూపంలో 'తాను చెట్టు అయితే, నీరు పరమాత్మ' అని 'తాను వెన్నెలయితే, చంద్రుడు పరమాత్మ స్వరూపం' అని 'పలికేది తనైనా పలికించెడువాడు పరమాత్ముడేనని', 'నీవు లేకున్నా - నేను ఎట్లుండు' అని భాషాపరంగా నిరాడంబరమైన భావపరంగా గంభీరమైన పదాలతో తెలుగులో రుబాయలను అందించాడు. ఉర్దూ భాష కోసం సర్వస్వాన్ని ధారపోసిన మహా మనిషి అయిన ప్రొఫెసర్ హబీబురహమాన్ ని సదాశివ చాలా ఇష్టపడేవారు. హిమాయత్ నగర్ లోని రాజప్రసాదం లాంటి భవనాన్ని ఉర్దూ భవన్ కోసం హబీబురహమాన్ ఇచ్చాడంట. ఉర్దూ భాష కోసం నిరంతరం శ్రమించిన ప్రొఫెసర్ ని అసలైన భాషాభిమానిగా వ్యక్తికరించాడు సదాశివ.

వ్యక్తి చిత్రణగురించి కూడా ఇలా తెలిపారు 'ఉల్లాసంతో ఉరకలు వేస్తున్నప్పుడు లేదా మనసు రోదిస్తున్నప్పుడు' రాసే రచనల్లో మన భావానికి తగ్గట్టు తగిన శబ్దాలు వాటికవే వచ్చి కూర్చుంటాయి బలవంతంగా, ఏదో రాయాలని రాసే వాక్యాలు అందంగా ఉండవచ్చు కానీ మన మాటలు ఎదుటి వాళ్ళ మనసులను తాకలేవు. అని సుకుమారంగా వ్యక్తి చిత్రణగురించి తెలిపారు. ఇలా జీవితంలో జీవితమంతా సంగీత సాధన చేసి దాన తపస్వినిగా పేరుగాంచిన చిన్న వయసులోనే అన్నింటిని త్యజించి దత్త భక్తురాలైన అంజనీ భాయ్ లాంటి వారివి ఎందరివో వ్యక్తి చిత్రణలో సదాశివ కలం నుండి జాలువారినవి.

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_07.php

సదాశివ తమ రచనల్లో అక్కడక్కడ కొంతమంది కళాకారుల వ్యక్తిత్వాన్ని పరిచయం చేశాడు. కానీ వారి వ్యక్తిగత విషయాలు సన్నగిల్లకుండా పాఠకులకు ఆ వ్యక్తిపై ఎలాంటి అగౌరవం ఏర్పడకుండా చూశాడు. ఇక్కడ కళాకారులను పాఠకుల పట్ల పాటించిన అద్భుత సమతూకం తెలుస్తుంది. తనకు తెలియని పాఠకుడితో దశాబ్దాల పరిచయమున్న దోస్తులతో మాట్లాడినట్లు చెప్పడం సదాశివ కి సాధ్యమైంది. వారి 'స్వరలయలు' కావ్యంలో వివిధ కవుల మీద కవుల వ్యక్తిత్వాలను గూర్చి వ్యాసాలు రాశాడు. సాహిత్య విమర్శ పరిభాష వారి రచనల్లో కనిపించవు. నేను 'సాహిత్య రసజ్ఞుడినే కానీ విమర్శకుడిని కాను' అన్నారు. స్వీయ ఆసక్తితో రచనలు చేశాడు. రచనల వెనుక ఉన్న రచయిత యొక్క వ్యక్తిగత జీవితం మరియు సామాజిక స్థితిగతులను గూర్చి వివరిస్తూ వాటి మధ్య ఉన్న సమన్వయాన్ని విశ్లేషించాడు మరియు చరిత్రకారుల గుణ దోషాలను కూడా ఎత్తిచూపి సవరించారు.

## 8. భాషాప్రావీణ్యత:

సదాశివ ఉర్దూ, ఫారసీ, హిందీ, మరాఠీ సాహిత్యాన్ని తెలుగులోకి అనువదించారు. ఈ అనువాదాలను వచనానువాదం, పద్యనువాదంగా రెండు రకాలుగా పాఠకులకు పరిచయం చేశారు. తన ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నప్పుడు విద్యార్థులను కూడా ఎప్పుడు పద్యాలను కంఠస్థం చేయమని చెప్పలేదట వారు చెబితే పాఠం చెప్పినట్లు ఉండేదట విషయం అంత అర్థమై పద్యం నోటికి వచ్చే విధంగా విలక్షణమైన పద్ధతిలో విద్యార్థులకు బోధించేవారట. ఇది నేటి సమాజానికి ఎంతో అవసరం ఎందుకంటే విద్యార్థి ఇష్టపూర్వకంగా అర్థం చేసుకుంటే ఎప్పటికీ మర్చిపోలేరు. ప్రస్తుతం విద్యార్థికి సమాచారం అంతా నెట్లో (Internet) లభిస్తుంది. కానీ దాన్ని అతడు అర్థం చేసుకోకుండా పరీక్ష కోసమే అన్నట్లుగా భావించి అందులోని అసలు విషయాలను గ్రహించడం లేదు. సదాశివ విద్యార్థికి పాఠ్యాంశంతో పాటు ఇతర నైతిక విలువల సమాచారాన్ని తెలుపుతూ ఆ వ్యక్తి యొక్క సమగ్ర స్వరూపాభివృద్ధికి దోహదపడేలా బోధించాలని అన్నారు. సదాశివ చిన్ననాటి నుండి ఏ విషయంలోనైనా ఒక పనిని మొదలుపెట్టినాడు అంటే, దాని అంతు చూడందే వదిలేవాడు కాదు. పద్య రచనల్లో, అనువాదాల్లో, సంగీతంలో, చిత్రలేఖనంలో అద్వితీయమైన అధికారాన్ని సంపాదించినా కూడా ఏమీ తెలియని వారి వలె సామాన్యంగా ఉండిపోయేవారు సదాశివ అదే వారి గొప్పతనం. వారి గ్రామంలో దీపావళి పండుగకు గోడలపై అందమైన చిత్రాలు వేసేవారు ఆ చిత్రాలను గమనించి తాను కూడా చిత్రాలను వేసేవాడట.

## 9. కళాపోషణ:

ఒకసారి 'నలదమయంతి' అనే సినిమాను చూశాడట. ఇంటికి వచ్చి తెల్ల కాగితంపై ఉదా రంగు సిరాల ముంచిన కలంతో ఆ సినిమాలోని దృశ్యాలను చిత్రించడం ప్రారంభించినట్లు తెలుస్తుంది. ఆయన వేసిన చిత్రాలను లక్ష్మయ్య గారనే డ్రాయింగ్ మాస్టర్

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_07.php

ముగ్దులై సదాశివ తో బొంబాయి J.J. ఆర్ట్స్ కళాశాల పరీక్షలకు కూర్చోబెట్టారట. అంటే ఆయనలో ఏది చూస్తే అది నేర్చుకోవాలని తపన కనిపిస్తుంది. ఇలా ఎన్నో రకాలైన కళా నైపుణ్యాలను సాధించాడు.

సదాశివ ఏదైనా ఒక కావ్యం రాసేముందు దానికి సంబంధించిన చిత్రాన్ని గీసుకునేవారు. విశ్వామిత్రము అనే కావ్యాన్ని రాసినప్పుడు రామలక్ష్మణులు, విశ్వామిత్రుడు, అహల్య చిత్రాలను వివిధ భంగిమలలో చిత్రించినారట. ఈనాటి ప్రఖ్యాత చిత్రకారులు కాపు రాజయ్య (పుట70) సదాశివ వద్ద నూనె రంగులు ఏ విధంగా వేయాలనే విషయంలో మెలకువలు నేర్చుకున్నారట. వీరిద్దరి మధ్య అనుబంధం చాలా ఆత్మీయంగా ఉండేదట. ఇలా చిత్రలేఖనమే కాదు, సంగీత శాస్త్ర పరిజ్ఞానం కూడా సదాశివ కి ఉంది. సంగీత శాస్త్ర పరిజ్ఞానం గురించిన ప్రశ్నలు తలెత్తినప్పుడు సదాశివ ఫణికుమార్ తో అన్నమాటలు అక్షరసత్యాలు. 'శాస్త్ర జ్ఞానం అంటూ ఏదీ ఉండదు' అదేదో ఉందని దాన్ని తెలుసుకోవడానికి ప్రత్యేక సాధన కూడా అవసరం లేదు. "రోజు సంగీతం వినడమే మార్గం - క్రమంగా రాగ రహస్యాలను చెవియే పసిగడుతుంది" అనే వాక్యాలు ఫణికుమార్ రాసిన సదాశివ మాస్టారు వ్యాసంలో కనపడతాయి. ఇలా సదాశివ సాహిత్యం వలన సంపాదించుకున్నది కీర్తి ప్రతిష్టలు మరియు పాఠకుల ప్రేమానురాగాలు.

సదాశివ కి ఎర్రన, పోతన పద్యాలు అంటే చాలా ఇష్టం మరియు ఆధునిక కవుల్లో జాషువా పద్యాలను ఇష్టపడే వారట. ప్రతి విజయ వంతుడైన 'పురుషుని వెనుక ఒక స్త్రీ ఉంటుంది' అనేది పెద్దల మాట. సదాశివ ప్రతిభ వివిధ కోణాల్లో వికసించడానికి కారకురాలు వారి సతీమణి సులోచనబాయి మాత్రమే అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. మహారాష్ట్ర నుండి వచ్చి తెలుగు నేర్చుకుని ఒక సాహితీ కృషి వలుని జీవిత సహచరినిగా, మామకి అణుకువ గల కోడలిగా, అత్తకి సొంత కూతురుగా, ముగ్గురు పుత్రులకు తల్లిగా, సదాశివ శిష్యులకు అనురాగవల్లిగా, బంధుమిత్రులకు ఆత్మీయురాలిగా, వివిధ రూపాలలో దర్శనమిచ్చిన శ్రీమతి సులోచన భాయి ధన్యజీవి అని సదాశివ ఆమె చేసిన సేవకు గుర్తుగా సదాశివ ఇంటి పేరు "సులోచన నిలయం" అని పేరు పెట్టారు. వెన్నెల రాత్రుల్లో మనుమరాళ్లను తీసుకొని పారిజాతం చెట్టు కింద మంచం వేసుకొని పడుకొని వాళ్లతో కథలు చెప్పించుకుని మురిసిపోయేవారు. ఇలాంటి విషయాలు ఎన్నో తన "యాది" గ్రంథం లో వివరించాడు. ఈ 'యాది' గ్రంథాన్ని తన పెద్ద మనుమడు నాగ కార్తీక్ కు అంకితం ఇచ్చాడు. ఇలా స్వయంగా "నిరీక్షణము" లాంటి ఎన్నో రచనలు చేసి, 2011లో "స్వరలయలు" అనే రచనకు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం అందుకున్న సదాశివ 'విభిన్న భాషా సంస్కృతుల వారధిగా' ప్రావీణ్యాన్ని సంపాదించి, నిరాడంబర జీవితాన్ని గడిపి, పాఠకుల హృదయాల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయాడు.

ఇలా సదాశివ ఎన్నో కళలలో స్వయంగా నైపుణ్యాన్ని సాధించి, సాదాసీదాగా జీవనమును కొనసాగించి 2012 ఆగస్టు ఏడవ తేదీన స్వర్గస్తులైనారు. భౌతికంగా వారు లేకపోయినా వారి స్ఫూర్తి మరియు వారి జ్ఞాపకాలు ఎప్పటికీ ప్రజల మదిలో తాజాగానే యాదిలో ఉంటాయి.

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_07.php

## 10. ముగింపు:

సామల జ్ఞాపకాల దొంతరలు పాఠకుల హృదయాలలో తాజాగా ఎప్పటికీ నిలిచే ఉంటాయి. ఎందుకంటే సాహిత్యాన్ని వినూత్న రీతిలో సామాన్య ప్రజానీకానికి, విద్యార్థి లోకానికి పలు భాషా నైపుణ్యాలను ముచ్చట్ల రూపంలో అందించి మారుమూల గ్రామం నుండి మహోన్నత శిఖరాలను అధిరోహించిన సామల ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమే. తెలంగాణ ముద్దుబిడ్డ అయినా సదా మన మదిలో మెదులుతూనే ఉంటారు.

## 11. పాదసూచికలు:

సామల సదాశివ మోనోగ్రామ్ తెలుగు అకాడమీ 39

సామల సదాశివ మోనోగ్రామ్ తెలుగు అకాడమీ31

సామల సదాశివ మోనోగ్రామ్ తెలుగు అకాడమీ70

## 12. ఉపయుక్తగ్రంథసూచి:

ఉర్దూ భాష కవితా సౌందర్యం తెలుగు యూనివర్సిటీ ప్రచురణ: 2004.

సదాశివ, సామల. యాది, విశాలాంధ్ర బుక్ హౌస్. హైదరాబాద్: 2005.

సదాశివ కావ్యసుధ. తెలుగు సాహిత్య సదస్సు, కాగజ్ నగర్: 2008.

రాజవర్ధన్, సామల. సామల సదాశివ మోనోగ్రాఫ్. హైదరాబాద్: 2017.,

***

**గమనిక: ఈ పత్రికలోని వ్యాసాలలో అభిప్రాయాలు రచయితల వ్యక్తిగతమైనవి.**

**వాటికి సంపాదకులు గానీ, పబ్లిషర్స్ గానీ ఎలాంటి బాధ్యత వహించరు.**

# AUCHITHYAM

*UGC-CARE listed Journal*

ISSN: 2583-4797

*Special Issue*

*International Research Journal for Telugu Language & Literary Studies*


తెలుగుశాఖ

ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి)

సిద్ధిపేట, తెలంగాణ.

# “సామల సదాశివ యాదిలో”



“కళారత్న” డాక్టర్ సామల సదాశివ గారి జయంతి ప్రత్యేకసంచిక


UGC CARE list - Group I Journal
Sr.No. 328 under
Arts and Humanities Discipline

May - 2023

Volume - 04 | Issue - 06

11-05-2023

www.auchithyam.com